


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 09-09-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 313 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## భారత మీడియా ప్రపంచీకరణ చెందాలి

### ప్రధాని నరేంద్రమోదీ



న్యూఢిల్లీ : భారత మీడియా ప్రపంచకీరణ చెందాలని ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. భారతీయ ఉత్పత్తులతోపాటు, భారతదేశ స్వరం కూడా ప్రపంచవ్యాప్తం అవుతున్నదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచమంతా భారత్‌ను శ్రద్ధగా గమనిస్తున్నదని చెప్పారు. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో పత్రికా గేట్ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.

ఈ సందర్భంగా పత్రికా గ్రూప్ చైర్మన్ గులాబ్ కొఠారీ రాసిన రెండు పుస్తకాలను ప్రధాని ఆవిష్కరించారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రతి అంతర్జాతీయ సంస్థలో భారత్ బలమైన ఉనికిని కలిగి ఉన్నదని, అందువవల్ల భారత మీడియా ప్రపంచీకరణ చెందాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. మన పత్రికలు, మ్యాగజైన్‌లు అంతర్జాతీయ కీర్తిని సాధించుకోవాలని ప్రధాని ఆకాంక్షించారు.

ప్రస్తుతం డిజిటల్ యుగంలో మనం డిజిటల్‌గా ప్రపంచంలోని ప్రతి మూలను చేరాల్సిన అసవరం ఉన్నదని ఆయన చెప్పారు.

ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో ఇస్తున్నట్లుగానే భారతీయ సంస్థలు కూడా అద్భుత రచనలకు సాహిత్య పురస్కారాలు ఇవ్వాలని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం కరోనా మహమ్మారి విషయంలో ప్రజల్లో చైతన్యం కలిగిస్తూనే, వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించి వారిలో అవగాహన కల్పిస్తూ భారత మీడియా సంస్థలు అందిస్తున్న సేవలు అమోఘమని ప్రధాని కొనియాడారు.

## సినీ నటుడు జయప్రకాశ్‌రెడ్డి

# కన్నుమూత

### ఎన్నో మరపురాని పాత్రలు..
### ప్రధాని మోదీ సంతాపం



అమరావతి : ప్రముఖ సినీ నటుడు జయప్రకాశ్‌రెడ్డి (74) కన్నుమూశారు. మంగళవారం తెల్లవారు జామున గుండెపోటుతో బాత్‌రూమ్‌లోనే కుప్పకూలిన ఆయన అక్కడికక్కడే

తరువాయి 4లో..

# కోవిడ్‌పై నిర్లక్ష్యం వద్దు..

## కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం జగన్ స్పందన వీడియో కాన్ఫరెన్స్



అమరావతి : కోవిడ్‌పై నిర్లక్ష్యం వద్దని.. నిరంతరం అప్రమత్తంగానే ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో కలెక్టర్లు,ఎస్పీలతో స్పందన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డిప్యూటీ సీఎం ఆళ్లనాని, మంత్రులు బొత్స, ఆదిమూలపు సురేష్ హాజరయ్యారు. కోవిడ్ నివారణ చర్యలు, స్కూళ్లు, అంగన్‌వాడీ, ఆస్పత్రుల్లో నాడు-నేడు, గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ, గిరిజన ప్రాంతాల్లో ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాలపై సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ కోవిడ్‌తో కలిసి జీవించాల్సిన పరిస్థితులున్నాయని.. ఈ నేపథ్యంలో ఉదాసీనత లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కోవిడ్-19 పరీక్షలు తప్పనిసరిగా జరగాలని, పీహెచ్‌సీలు, యుహెచ్‌పీలు, ఏరియా ఆసుపత్రులు, టీచింగ్ ఆసుపత్రలు, జీజీహెచ్‌లలో పరీక్షల నిర్వహణ తప్పనిసరి ఉండాలన్నారు.

"కోవిడ్ పరీక్షల కోసం ఎక్కడికి వెళ్ళాలో అర్థం కాని పరిస్థితి. రాష్ట్రంలో ఎవరికీ రాకూడదు. కోవిడ్ పరీక్షలు, ప్రజల నుంచి వచ్చే విజ్ఞప్తులు, ఆసుపత్రుల్లో అడ్మిషన్లు తదితర అన్ని అవసరాలకు 104 కాల్ సెంటర్‌ను ఉపయోగించుకోవాలి. ఈ నంబర్‌ను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలి. ఈ కాల్ సెంటర్ నుంచి జిల్లా కలెక్టర్లకు రిక్వెస్ట్‌లు వస్తే వెంటనే దానిపై స్పందించాలి. ఆ ఫోన్ కాల్స్‌పై ఎలా రెస్పాండ్ అవుతున్నామనేదే పని తీరుకు అద్దం పడుతుంది. కాల్ సెంటర్‌కు ఫోన్ చేసిన వ్యక్తి పట్ల మనం ఎలా రెస్పాండ్ అవుతున్నామో జిల్లా కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలి. జిల్లా కలెక్టర్లు, జేసీలు ప్రతి రోజూ 104 కాల్ సెంటర్లకు, జిల్లా కోవిడ్ సెంటర్లకు మాక్ కాల్స్ చేసి, వ్యవస్థలో ఎక్కడైనా ఉదాసీనత వుందా లేదా అనే దానిని పరీక్షించాలని" సీఎం పేర్కొన్నారు.

ఆర్‌టీపీసీఆర్, ట్రూనాట్ పరీక్షల్లో నమూనాలు తీసుకున్న 24 గంటలు, రాపిడ్ పరీక్షలో 30 నిమిషాల్లో ఫలితం అందించే విధంగా జిల్లా కలెక్టర్లు దృష్టిపెట్టాలన్నారు. జిల్లాల్లోని అన్ని ల్యాబ్‌లకు అవసరమైన పరికరాలను అందించామని, ఎక్కడా కిట్లు లేవనే పేరుతో పరీక్షలు నిరాకరించకూడదని సీఎం స్పష్టం చేశారు. పాజిటివ్ కేసుల్లో ప్రైమరీ, సెకండరీ కాంటాక్ట్‌లు వున్న వారిని కచ్చితంగా హెూం క్వారంటైన్‌లో వుంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.

"కోవిడ్ నేపథ్యంలో అదనంగా 17 వేల మంది వైద్యులు, ఇతర సిబ్బందిని ఆరు నెలల కాలానికి కాంట్రాక్ట్ విధానంలో నియమించేందుకు అనుమతి ఇచ్చాం. మరో 11 వేల మంది ట్రైనీ నర్స్‌లను తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నాం. దీనికి సంబంధించి ఇంకా కొన్నిచోట్ల నియామకాలు పూర్తి కాలేదు, వాటిని వెంటనే పూర్తి చేయాలి. మరో వారం రోజుల్లో రెగ్యులర్ పోస్టులు భర్తీ ప్రక్రియ పూర్తి చేయాలి. నియామకం పొందిన అభ్యర్థులు వెంటనే వారికి నిర్దేశించిన కోవిడ్ విధుల్లో చేరాలి. దానిని కూడా కలెక్టర్లు, జేసీలు పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు.

హెూం ఐసోలేషన్‌లో వున్న వారికి అవసరమైన మందులతో కూడిన మెడికల్ కిట్‌లను పంపిణీ చేశామని, మెడికల్ ఆఫీసర్ ఫోన్‌లో 14 రోజుల పాటు పేషంట్‌కు అందుబాటులో వుండాలన్నారు. జాయింట్ కలెక్టర్లు ఈ హెూం కిట్‌లలో అన్ని మందులు వున్నాయో లేదో పర్యవేక్షించాలని" సీఎం సూచించారు.

గ్రామ, వార్డు సచివాలయాల్లో

తరువాయి 2లో..

## జూట్ మిల్లు కార్మికులకు రూ.25 కోట్లు డిసెంబరులోగా చెల్లింపు

### - పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



భీమునిపట్నం: చిట్టివలస జూట్ మిల్లు కార్మికులకు రూ. 25 కోట్లు నష్టపరిహారం చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరించినట్లు పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన సర్క్యూట్ హౌస్ లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అక్టోబరు నెలలో రూ.11 కోట్లు, నవంబరు నెలలో రూ.7 కోట్లు డిశంబరులో రూ.7 కోట్లు చెల్లిస్తారని చెప్పారు. దీనికి కార్మిక సంఘాలు కూడా అంగీకరించాయన్నారు. ఈ రోజు మధ్యాహ్నం కార్మిక సంఘాలు, యాజమాన్యాలుతో జరిపిన చర్చలు ఫలించాయన్నారు. అదే విధంగా 694 క్యాజువల్ కార్మికులకు రూ.25 వేలు ఇచ్చేందుకు అంగీకరించారన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం కార్మికులకు పూర్తి న్యాయం చేసేందుకు కృషి చేశామన్నారు. ఈ ఒప్పందం వల్ల 6,500 మంది కార్మికులకు మేలు జరుగుతుందన్నారు.

జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ మాట్లాడుతూ

తరువాయి 2లో..

## అక్టోబర్ 2న ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాల పంపిణీ

అమరావతి : అక్టోబర్ 2 (గాంధీ జయంతి) రోజున 35షెడ్యూల్డ్ మండలాల్లో ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో కలెక్టర్లు, ఎస్పీలతో స్పందన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. సరిహద్దులను గుర్తించడం, సరిహద్దు రాళ్లను వేయడం, లబ్ధిదారులను వారికి కేటాయించిన భూమి వద్ద నిలబెట్టి పోటోలు తీయడం, రికార్డుల్లో దాన్ని నమోదు చేయడం, వెబ్ ల్యాండ్, ఆర్‌ఓఎఫ్‌ఆర్ డేటాబేస్‌లో ఈ వివరాలను నమోదు చేయడం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా అర్బన్ హెల్త్ క్లినిక్స్‌కు స్థలాల గుర్తింపు పూర్తి చేయాలన్నారు. కొత్తగా 16 టీచింగ్ ఆసుత్రులను నిర్మించబోతున్నామని తెలిపారు. వచ్చే నెలలో వీటికి టెండర్లు జరుగుతాయని చెప్పారు.

ఇప్పటివరకు మొత్తం పదకొండు టీచింగ్ ఆసుపత్రులు ఉన్నాయని, వాటికి కొత్తగా పదహారు కలిస్తే 27టీచింగ్ ఆసుపత్రులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

# త్వరలో వంశధార పూర్తి

### జిల్లాకు ప్రధానమైనది వంశధార ప్రాజెక్టు

### జిల్లాను ప్రగతి పథంలో నడిపించుటకు ప్రభుత్వం కృషి

### - ఉప ముఖ్యమంత్రి క్రిష్ణదాస్



శ్రీకాకుళం : వంశధార ప్రాజెక్టును త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన క్రిష్ణ దాస్ అన్నారు. శ్రీకాకుళంలో రూ.1.98 కోట్లతో నిర్మించిన బొడ్డేపల్లి రాజగోపాలరావు వంశధార ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజినీర్ కార్యాలయ భవనాన్ని ఉప ముఖ్యమంత్రి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి క్రిష్ణ దాస్ మాట్లాడుతూ జిల్లాకు ప్రధానమైనది వంశధార ప్రాజెక్టు అన్నారు. రాష్ట్రంలో ప్రాధాన్యత గల జలవనరుల ప్రాజెక్టులలో వంశధార ప్రాజెక్టును చేర్చడం జరిగిందని అన్నారు. శ్రీకాకుళం జిల్లాకు వంశధార జీవనాడి అని

తరువాయి 2లో..

## కరోనా ఆఖరి మహమ్మారి కాదు

### - డబ్ల్యూహెచ్‌ఓ

జెనీవా: కరోనా వైరస్ ప్రపంచ దేశాలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. వైరస్ కట్టడి కోసం అన్ని దేశాలు లాక్‌డౌన్‌లోకి వెళ్లడంతో ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. ఈ కష్టాల నుంచి గట్టెక్కేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ మరో హెచ్చరిక చేసింది. కరోనా వైరస్ లక్షల మంది ప్రాణాలు తీసుకుంటున్నదని, ఇదే చివరి మహమ్మారి కాదని, భవిష్యత్తులో మరిన్ని ఉత్పాతాలు తప్పవని ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్‌ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ గెబ్రియేసస్ హెచ్చరించారు.

'వైరస్ ఉత్పాతాలు, మహమ్మారి విజృంభణలు నిజ జీవితంలో ఎప్పుడూ తప్పవనే విషయాన్ని చరిత్ర స్పష్టం చేస్తున్నదని, రాబోయే మహమ్మారులను ఎదుర్కొనేందుకు ప్రస్తుతానికంటే మరింత సంసిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రజారోగ్యంపై ప్రభుత్వాలు భారీగా ఖర్చుచేయాల్సిన అవసరం ఉన్నదని డబ్ల్యూహెచ్‌ఓ డైరెక్టర్ జనరల్ స్పష్టంచేశారు.

స్పానిష్ ఫ్లూ మొదలు సార్స్, మెర్స్, ఎబోలా, స్వైన్‌ఫ్లూ వంటి ఎన్నో వైరస్‌లు విజృంభిస్తూ మానవాళికి సవాల్ విసురుతూనే ఉన్నాయని, కేవలం కరోనా వైరస్‌తోనే ప్రమాదం ముగిసిపోలేదని, రానున్న రోజుల్లో మరిన్ని మహమ్మారులను ఎదుర్కొనేందుకు ప్రపంచ దేశాలు అప్రమత్తంగా, మరింత సన్నద్ధతతో ఉండాలని డబ్ల్యూహెచ్‌ఓ సూచించింది.

అదేవిధంగా కేవలం ఏ ఒక్క దేశమో వ్యాక్సిన్ పంపిణీ చేపట్టినంత మాత్రాన మహమ్మారిని అరికట్టలేమని డబ్ల్యూహెచ్‌ఓ అభిప్రాయపడింది. దేశాలన్నీ అనుసంధానమై ఉన్న ప్రపంచంలో, స్వల్ప ఆదాయ దేశాల ప్రజలకు వ్యాక్సిన్ అందకపోతే అది మరింత విస్తరించే ప్రమాదం ఉంటుందని డబ్ల్యూహెచ్‌ఓ హెచ్చరించింది. అందుకే ప్రతి దేశానికి వ్యాక్సిన్ అందించడం ఎంతో కీలకమని తెలిపింది.

కాగా, కరోనా వ్యాక్సిన్ అన్ని దేశాలకు

తరువాయి 2లో..



# కోవిడ్ చికిత్స పై దృష్టి సారించాలి

శ్రీకాకుళం : రాష్ట్రంలో కోవిడ్ టెస్టులు బాగా జరగాలని, కోవిడ్ బాధితులకు మెరుగైన చికిత్సను అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్.జగన్ మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ లతో రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జిల్లాల్లో కోవిడ్ చికిత్స బాగా అందాలని, కోవిడ్ టెస్టింగ్ బాగా జరగాలని సూచించారు. హెూమ్ ఐసోలేషన్ లో ఉన్నవారికి కిట్లు అందాలని, వైద్యులు సమయానుసారం భాదితులకు చికిత్సను అందించాలని చెప్పారు. కోవిడ్ కేర్ సెంటర్ లలో సౌకర్యాలు బాగుండాలని, నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఆక్సిజన్ సరఫరాపై దృష్టి సారించాలని, ఆక్సిజన్ వృథా కాకుండా పర్యవేక్షణ చేయాలని సి.ఎం పేర్కొన్నారు. ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారి వివరాలు కూడా ఉండాలని తద్వారా మంచి చికిత్స అందించుటకు అవకాశం ఉంటుందని చెప్పారు. సెప్టెంబర్ 1 వ తేదీ నుండి గ్రామ సచివాలయ ఉద్యోగులకు బయోమెట్రిక్ హాజరు తప్పని సరి అని, గ్రామ సచివాలయ ఉద్యోగులు విధిగా సచివాలయంలో ఉండాలని ఆదేశించారు. గ్రామ వాలంటీర్లు రోజులో ఏదో ఒక సమయంలో సచివాలయంలో అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రభుత్వ సేవలు నిర్ణీత సమయంలో ప్రజలకు అందాలని తెలిపారు. వీటి ఆధారంగా జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ల పనితీరు అంచనా వేయడం జరుగుతుందని సి.ఎం చెప్పారు. సచివాలయ పోస్టుల భర్తీకి నిర్వహించే పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, ఎక్కడా ఎటువంటి పొరపాట్లు జరగరాదని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో దాదాపు 16 వేల పోస్టులకు 10.57 లక్షల మంది హాజరు అవుతున్నారని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. ప్రతీ సచివాలయంలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పోస్టర్లు, సమాచారం ప్రదర్శించి ఉండాలని అన్నారు. ఉపాధి హామీ క్రింద దాదాపు 4 వేల కోట్ల రూపాయల మెటీరియల్ కాంపోనెంట్ ఉందని, వారానికి సగటున 10 కోట్ల రూపాయల మేర ప్రతి జిల్లా ఖర్చు చేయాలని తెలిపారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్ఆర్ గ్రామ క్లినిక్ భవనాలు, కాలువలు, సీసీ రోడ్లు, అంగన్వాడీ భవనాలు తదితర పనులపై దృష్టి సారించాలని చెప్పారు. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు మెటీరియల్ కాంపోనెంట్ ఖర్చులో దృష్టి పెట్టాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. నాడు నేడు కార్యక్రమంలో పాఠశాలలలో సెప్టెంబర్ 30 నాటికి పనులు పూర్తి చేయాలని, నాణ్యతలో ఎటువంటి లోపాలను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాలలో పనులు కూడా పూర్తి చేయాలని అన్నారు. అక్టోబర్ 2 వ తేదీన 35 షెడ్యూల్ మండలాల్లో పట్టాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఆర్ఓఎఫ్ఆర్ లేదా అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను అర్హత కలిగిన ప్రతి గిరిజన కుటుంబానికి 2 ఎకరాలు చొప్పున పంపిణీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నెల 11 న వైయస్ఆర్ ఆసరా కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు.




ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ జె.నివాస్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దార్, జాయింట్ కలెక్టర్లు డా.కె.శ్రీనివాసులు, సుమిత్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా ఎన్.అనురాధ, సమగ్ర శిక్షా అభియాన్ పథక సంచాలకులు పి.వి. రమణ, ఇఇ వి.వేంకట కృష్ణయ్య, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కె.శ్రీధర్, ఉప సంచాలకులు రాబర్ట్ పాల్, ఏపిఎంఐడిసి కార్యనిర్వాహక ఇంజినీర్ కె.రాంబాబు, డిఇ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






*నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, శాఖ మహానగర టిడిపి నాయకులు పట్టాభి.*

## చీఫ్ సూపరింటెండెంట్ల పాత్ర కీలకం

**– జెడ్.పి. సి.ఇ.ఓ జి.చక్రధరరావు**

శ్రీకాకుళం : జిల్లాలో నిర్వహించనున్న గ్రామ సచివాలయ పోస్టుల భర్తీ నియామక పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్ల పాత్ర కీలకమని జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణ అధికారి జి.చక్రధరరావు స్పష్టం చేసారు. గ్రామ సచివాలయ పోస్టుల భర్తీ నియామక పరీక్షల నిర్వహణలో భాగంగా చీఫ్ సూపరింటెండెంట్లకు శిక్షణ కార్యక్రమం మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరం మరియు బాపూజీ కళామందిర్ లలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జిల్లాలో ఈ నెల 20 నుండి 26 వరకు జరగనున్న గ్రామ సచివాలయ పోస్టుల భర్తీ నియామక పరీక్షలను పక్కాగా నిర్వహించాలని, ఇందుకు చీఫ్ సూపరింటెండెంట్లు కీలకపాత్ర వహించాల్సి ఉందని సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్లు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలను ముందుగానే పరిశీలించుకోవాలని, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవలసిన బాధ్యత చీఫ్ సూపరింటెండెంట్లపై ఉందని ఆయన స్పష్టం చేసారు. చీఫ్ సూపరింటెండెంట్లు నిర్వర్తించవలసిన విధులను పూర్తిగా అవగాహన చేసుకోవాలని, ఎటువంటి సందేహం ఉన్న వాటిని నివృత్తి చేసుకొని వెళ్లాలని ఆయన కోరారు. ప్రతీ చీఫ్ సూపరింటెండెంటుకు పరీక్షా కేంద్రాలను కేటాయించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రానికి అవసరమైన ఓఎంఆర్ షీట్లుతో పాటు అదనపు ఖాళీ ఓఎంఆర్ షీట్లను కూడా కేటాయిస్తామని, వీటితో పాటు ఫొటో అటెండెన్స్ షీట్సు, పరీక్షా కేంద్రానికి అవసరమైన ప్యాకింగ్ మెటీరియల్ ను కూడా అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఎక్కడా ఎటువంటి పొరపాట్లు జరగకుండా ఆయా పరీక్షా కేంద్రాలకు మెటీరియల్ ను అందజేయవలసిన గురుతర బాధ్యత చీఫ్ సూపరింటెండెంట్లదేనని తేల్చిచెప్పారు. ప్రతీ పరీక్షా కేంద్రానికి ఫర్నిచర్, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌళిక సదుపాయాలను ముందే పరిశీలించుకోవాలని, ప్రాథమిక వైద్య కిట్లు, పోలీసు బందోబస్తు వంటివి ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. ప్రతీ కేంద్రంలో అవసరమైన ఏర్పాట్లను సంబంధిత అధికారులు చేసేలా జిల్లా కలెక్టర్ జె.నివాస్ ఇప్పటికే ఆదేశాలు జారీచేయడం జరిగిందని, ఆయా ఏర్పాట్లు సరిగా ఉన్నదీ లేనిదీ పరిశీలించుకోవాలని ఆయన తెలిపారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో శిక్షకులు మరియు విశ్రాంత యం.పి.డి.ఓ వి.రామస్వామి, గార మండలం ఉప్పివానిపేట యం.పి.యు.పి స్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.శేషగిరిరావు, గార యం.పి.యు.పి స్కూల్ అసిస్టెంట్ యు.శ్రీహరి, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పనులు వేగవంతం చేయాలి

విజయనగరం : పంచాయతీరాజ్‌శాఖ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అందుకు గ్రామీణ తాగునీటి సరఫరాల శాఖకు కొన్ని పనులు అప్పగించిందని ఎస్ఈ పప్పు రవి అన్నారు. బొబ్బిలి పంచాయతీరాజ్‌శాఖ ఉప కార్యనిర్వాహక కార్యాలయంలో డీఈ, ఏఈలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

పార్వతీపురం డివిజన్ పరిధిలోని 8 మండలాలు ఐటీడీఏ పీవో పర్యవేక్షిస్తారని, మిగిలిన 10 మండలాలు ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ చూస్తుందన్నారు.

## వాహనదారులను దోపిడీ చేస్తున్న పెట్రోల్ బంక్ యజమానులపై క్రిమినల్ కేసు పెట్టాలి

**- జి.వామనమూర్తి డిమాండ్**




విశాఖపట్నం : ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ బంక్‌ల్లో పంపింగ్ యంత్రాల్లో (డిస్పెన్సింగ్ యూనిట్లు) చిప్‌లు పెట్టడం, మదర్ బోర్డులు, డిస్‌ప్లే బోర్డులను, కీ ప్యాడ్‌లను ట్యాంపరింగ్ చేసి వాహనదారులపై రోజుకు సుమారు 50 వేల రూపాయలు మోసాలు చేస్తున్న పెట్రోల్ బంక్ యజమానులపై క్రిమినల్ కేసులు పెట్టి బంక్‌లకు ఇచ్చిన లైసెన్స్‌లను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఉదయం 10 గంటలకు ఆదర్శనగర్ కైలాసగిరి రోడ్డులో ఎ.పి.ఆటోడ్రైవర్స్ & వర్కర్స్ ఫెడరేషన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరసన ధర్నా జరిగినది. కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ బంక్‌ల్లో నకిలీ చిప్‌లు పెట్టి ప్రతి లీటర్ డీజిల్, పెట్రోల్ 20 నుంచి 30 ఎం.ఎల్ వరకు తక్కువ ఆయిల్ కొడుతూ పెట్రోల్ బంక్‌లో రోజుకి సుమారు 50 వేల రూపాయలు వాహనదారులపై భారాలు వేసి దోపిడీ చేస్తున్న పెట్రోల్ బంక్‌లపై తూనికలు, కొలతలు, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్టుమెంట్, పౌర సరఫరాల అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. పెట్రోల్ బంక్‌ల్లో జరుగుతున్న నిలువుదోపిడీ, ప్రచార సాధనాల్లో వచ్చిన తరువాత అధికారులు హడావుడిగా కొన్ని ఎంపిక చేసుకున్న బంకుల్లో విచారణ చేసి అన్ని అక్రమాలు చోటు చేసుకున్న బంక్ యజమానులపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని మండిపడ్డారు. అక్రమాలకు పాల్పడుతున్న పెట్రోల్ బంక్‌లను సీజ్ చేసే అవకాశం లేకపోవడమే అనడం అన్యాయమన్నారు. మదర్‌బోర్డులు, కీప్యాడ్‌లు, డిస్‌ప్లే బోర్డులకు అధికారులు సీజ్ చేసే అవకాశాన్ని ప్రభుత్వంనుంచి అనుమతి పొంది వాహనదారులను దోపిడీ చేస్తున్న పెట్రోల్ బంక్ యజమానులనుంచి రక్షణ కల్పించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. అనేక పెట్రోల్‌బంక్‌ల్లో కొలతలు, కల్తీలను ప్రతీ 3 నెలలకొక్కసారి విచారణ చేసి కల్తీలను, కొలతలను అరికట్టాలని కోరారు. అనేక పెట్రోల్ బంక్‌ల్లో వాహనదారులకి ప్రభుత్వాలు కల్పించిన మౌలిక సదుపాయాలు, పెట్రోల్ బంక్‌ల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ, పనికి భద్రత కల్పించకుండ పెట్రోల్ బంక్ యజమానులు లాభాలు గడించుకుంటూ వాహనదారులను తమ వద్ద పని చేస్తున్న కార్మిక ఉద్యోగులను నిలువుదోపిడీ చేస్తున్న లేబర్ అధికారులకు ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు చీమ కుట్టినట్లు లేదని అన్నారు. పెట్రోల్ బంక్‌ల్లో జరుగుతున్న దోపిడీని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రావి కృష్ణ, డి.అప్పారావు, కె.గణేష్, ఎం.రమణ, పి.అసిరయ్య, జి.శ్రీనివాస్‌రెడ్డి, ఎం.వి. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## కోవిడ్‌పై నిర్లక్ష్యం వద్దు..

బయోమెట్రిక్ అటెండెన్స్‌లు ప్రవేశపెట్టాలి. ప్రతి సచివాలయ ఉద్యోగి సచివాలయంలోనే కూర్చుని విధులు నిర్వహించాలి. వాలంటీర్లు వారంలో కనీసం మూడు రోజులు సచివాలయంలో అటెండెన్స్ ఇవ్వాలి. ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టులను భర్తీ చేయాలి. ప్రజలకు అందించే సేవలకు సంబంధించి ఇచ్చిన టైం లైన్‌లోనే పని చేయాలి. వారానికి రెండుసార్లు కలెక్టర్లు.. నాలుగుసార్లు జేసీలు గ్రామ సచివాలయాలను సందర్శించాలి. నెలకు రెండుసార్లు హెచ్‌వోడీలు, సెక్రటరీలు గ్రామ సచివాలయాలకు వెళ్లాలి. 200 మందితో ఇప్పటికే కాల్ సెంటర్ ఏర్పాటు చేశాం. ఎప్పటికప్పుడు గ్రామ సచివాలయాల్లో సేవలను ఈ కాల్‌సెంటర్ పర్యవేక్షిస్తుందని'' సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు.

**ఉపాధి హామీపై సీఎం వైఎస్ జగన్**

నరేగాకు సంబంధించి రాష్ట్రానికి 4.25 కోట్ల పనిదినాలు అదనంగా వచ్చాయి. దీనితో పాటు అదనంగా మెటీరియల్ కాంపోనెంట్ కూడా పెరుగుతుంది. రూ.4వేల కోట్లకు సంబంధించిన మెటీరియల్ కాంపోనెంట్‌కు అవకాశం వుంది. ప్రతి జిల్లాలో రూ.పదికోట్లు ప్రతి వారంలో మెటీరియల్ కాంపోనెంట్‌ను వినియోగించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుని పనులు చేపట్టాలి. పేమెంట్లు కూడా ఈ నెలలో పెండింగ్ లేకుండా చెల్లించేందుకు చర్యలు తీసుకుంటాం. గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్స్‌ను పూర్తి చేయడం, అంగన్ వాడీ కేంద్రాల నిర్మాణాలు, స్కూల్ కాంపౌండ్ లను పూర్తి చేయడంపై దృష్టిపెట్టాలి. ఈ నెలాఖరు నాటికి ఈ నిర్మాణాలు పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేయాలి. అక్టోబర్ నుంచి డ్రైన్స్, గతంలో ఒకశాతం పనులు జరిగి, నిలిపివేసిన వాటికి కూడా అనుమతి ఇవ్వాలి. రూ.2వేల కోట్ల పనులు ఒకశాతం కన్నా ఎక్కువ ఖర్చు చేసినవి వున్నాయి. వాటికికూడా అనుమతులు ఇస్తాం.

# త్వరలో వంశధార పూర్తి



ఆయన పేర్కొన్నారు. వంశధార ప్రాజెక్టును త్వరలో పూర్తి చేయడమే కాకుండా నిర్వాసితులకు అందాల్సిన నష్టపరిహారం కూడా త్వరలో అందిస్తామని ఆయన చెప్పారు. జిల్లాను ప్రగతి పథంలో నడిపించుటకు ప్రభుత్వం కృత నిశ్చయముగా ఉందని తెలిపారు. వై. యస్.రాజశేఖర రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జలవనరుల ప్రాజెక్టులను చేపడుతున్నారని ఆయన అన్నారు.



రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం మాట్లాడుతూ బొడ్డేపల్లి రాజగోపాల రావు వంశధార ప్రాజెక్టు పర్యవేక్షక ఇంజనీర్ నూతన కార్యాలయ భవనం ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. శ్రీకాకుళం జిల్లా నదులకు నిలయమని, ఆ నదీ జలాలను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని అన్నారు. ప్రభుత్వం కొత్తగా ఇండస్ట్రియల్ ఎస్టేట్ లను ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా పొందూరు మండలం వి.ఆర్.గూడెం వద్ద ఒక ఇండస్ట్రియల్ ఎస్టేట్ రానుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె నివాస్, శాసన సభ్యులు ధర్మాన ప్రసాదరావు, జలవనరుల శాఖ నార్త్ కోస్ట్ సిఇ సి హెచ్.శివరామ ప్రసాద్, ఎస్ ఇ లు పి.రంగారావు, డోల తిరుమల రావు., మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, ప్రకాష్, తదితర అధికార అనాధికారులు పాల్గొన్నారు.

## జూట్ మిల్లు కార్మికులకు రూ.25 కోట్లు డిసెంబరులోగా చెల్లింపు



మంత్రి శ్రీనివాసరావు చొరవతో జూట్ మిల్లు సమస్య కొలిక్కి వచ్చిందన్నారు. గత కొంత కాలంగా చర్చలు జరుగుతున్నాయని, కరోనా కారణంగా చర్చలు కొనసాగలేదని, ఈలోగా ఆర్థిక సంవత్సరం ముగిసిందని చెప్పారు. కార్మికులకు నష్టపరిహారం సజావుగా జరిగేందుకు చెల్లింపు ప్రక్రియను జిల్లాయంత్రాంగం పర్యవేక్షిస్తుందని వెల్లడించారు.

ఈ సమావేశంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సాంబశివరావు, జూట్ మిల్లు యజమాని కె.కె.బజోరియా, కార్మిక నాయకులు జె.వి.కైలాసరెడ్డి (కాంగ్రెస్ కార్మిక సంఘం), కె.ఈశ్వరరావు (ఎఐటియుసి), యు.బ్రహ్మాజీ (టిఎన్ టియుసి), వరహాలరాజు (ఐఎన్ టియుసి) తదితరులు పాల్గొన్నారు.

## కరోనా ఆఖరి మహమ్మారి కాదు

సమానంగా అందేలా 'కొవ్యాక్స్' కార్యక్రమాన్ని చేపట్టింది. తద్వారా టీకా తయారుచేసుకోలేని, కొనలేని దాదాపు 100 దిగువ, మధ్యతరగతి దేశాలకు వ్యాక్సిన్ అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నది. ఈ కార్యక్రమంలో భారత్‌ను భాగస్వామిగా చేర్చుకునేందుకు డబ్ల్యూహెచ్ఓ ఇప్పటికే చర్చలు జరుపుతున్నది.

అయితే, అమెరికా మాత్రం ఈ కార్యక్రమంలో చేరబోమని ఇప్పటికే ప్రకటించింది.

# ఉపగ్రహ సాంకేతిక పరిజ్ఞానంపై పరిశోధనకు గీతం పిహెచ్‌డి అవార్డు

సాగర్‌నగర్ : ఉపగ్రహ ప్రయోగాలకు, క్షిపణుల సమర్ధ వినియోగానికి అవసరం అయిన వై-మాక్స్ ప్రయోజనాలపై అద్యయనం చేసినందుకు గాను గీతం ఇసిఇ విభాగం పరిశోధక విద్యార్థి సిహెచ్.వి.రవిశంకర్‌కు గీతం పిహెచ్‌డి అవార్డును ప్రకటించింది. చిన్న పరిమాణంలో ఉండే యాంటెన్నా ద్వారా బ్రాడ్‌బాండ్ సహాయంతో యుద్ధాలలో వినియోగించే క్షిపణులు, ఎయిర్‌క్రాఫ్ట్‌లను సమర్థంగా ఉపయోగించే సిగ్నలింగ్ పరిజ్ఞానం రూపొందించినట్లు డాక్టర్ రవిశంకర్ తెలిపారు. గీతం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఇసిఇ) విభాగం అధిపతి డాక్టర్ పి.వి.వై. జయశ్రీ పర్యవేక్షణలో తన పరిశోధన జరిపినట్లు డాక్టర్ రవిశంకర్ తెలిపారు.

బయో మెడికల్ ప్రయోజనాలపై పిహెచ్‌డి.

గీతం ఇసిఇ విభాగానికి చెందిన కె.శశిధర్ "డిజైన్ ఆఫ్ హై స్పీడ్ లో పవర్ 9 బిట్" అనే అంశంపై జరిపిన పరిశోధనకు పిహెచ్‌డి అవార్డు ప్రకటించారు. ఉపగ్రహాలు, బయో మెడికల్ అవసరాలకు తన పరిశోధన ప్రయోజనకరంగా నిలుస్తుందని డాక్టర్ శశిధర్ వెల్లడించారు. డాక్టర్ ఐ. శ్రీనివాసరావు పర్యవేక్షణలో తన పరిశోధనలు జరిపినట్లు డాక్టర్ శశిధర్ వెల్లడించారు.

## రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ కంటి ఆపరేషన్ కు నిధులు విరాళం



విశాఖపట్నం : రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ ఒక సాధారణ మత్స్యకారుడు యెల్లాజీ యొక్క కంటి ఆపరేషన్ కు నిధులు సమకూర్చింది, అతను సాధారణ గ్లో కోమాతో బాధపడుతున్నాడు మరియు జీవనోపాధి పొందలేకపోయాడు. ఈ తరుణంలో రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ అధ్యక్షుడు కెప్టెన్ ఆర్ ఎస్ కాశీ ప్రసాద్, కార్యదర్శి ఆర్టిఎన్ విఠల్ ప్రసాద్, రోటరీ బ్లడ్ బ్యాంక్ కార్యదర్శి రోటేరియన్ రాంబాబు, రోటేరియన్ బగ్గం శ్రీనివాస రావుతో పాటు సభ్యులను సంప్రదించారు. అధ్యక్షుడు కెప్టెన్ కాశీ ప్రసాద్ మాట్లాడుతూ ఆన్‌లైన్ ఛారిటీ గేమ్ నిర్వహించడం ద్వారా ఈ నిధులు సేకరించారని, ఈ ప్రయోజనం కోసం ఉదారంగా విరాళం ఇచ్చిన రోటరీ సభ్యులకు మరియు వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నిర్మాత నట్టికుమార్ పుట్టినరోజు సందర్భంగా కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ



కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న పూర్ణ థియేటర్ మేనేజర్ గవిరెడ్డి శ్రీనివాస్

చోడవరం : చోడవరం పట్టణంలోని పూర్ణ సినిమా థియేటర్ యజమాని, నిర్మాత నట్టి కుమార్ పుట్టినరోజు సందర్భంగా...

థియేటర్ లో పనిచేస్తున్న 20 మంది కార్మికులకు మంగళ వారం సుమారు 30 వేల రూపాయలు విలువైన నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. వీటిని సినిమా థియేటర్ మేనేజర్ గవిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్మికులకు పంపిణీ చేశారు. కరోనా సమయంలో సినిమా థియేటర్ మూత పడిన, థియేటర్ లో పని చేస్తున్న కార్మికులకు ప్రతి నెల కొంతమేర ఆర్థికంగా చేదోడు వాదోడుగా ఉండడంతోపాటు వారికి అవసర మైన నిత్యావసర సరుకులను అందజేసి నలు గురికి ఆదర్శంగా నిలవడం పైన కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రేమ విఫలం - ప్రియుడు ఆత్మహత్య

మధురవాడ : మహా విశాఖ జోన్ 1 పరిధి 5 వ వార్డ్ వైయస్సార్ కాలనీలో ఇద్దరు యువతీ యువకులు వేరు వేరు ప్రాంతాల్లో సోమవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడటంతో స్థానికంగా కలకలం రేపింది. ఇందిలో యువకుడు మృతి చెందగా యువతీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృత్యువుతో పోరాడుతుంది. ప్రేమ వ్యవహారం బెడిసి కొట్టడంతో ఇంట్లోనే యువకుడు ఫ్యాన్ కు ఉరి వేసుకొని మృతిచెందగా, యువతీ బహుళ అంతస్తు భవనంపై నుంచి దూకి యువతి ఆత్మహత్యకు యత్నించింది. గాయాలపాలైన యువతిని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు స్థానికుల కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే విశాఖ 5వ వార్డ్ మధురవాడ వైయస్సార్ కాలనీ 13 వా బ్లాక్ లో నివాసం ఉంటున్న ఇంజరపు అరుణ్ కుమార్ (23) సోమవారం రాత్రి తన ఇంటిలోని ఫ్యాన్ కు ఉరి వేసుకొని మృతి చెందాడు. ఈ కేసు దర్యాప్తు విషయమై స్థానిక పీఎం పాలెం ఎస్సై హరికృష్ణ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని విచారిస్తుండగా, ప్రక్కన ఉన్న 12వ బ్లాక్ లోని బహుళ అంతస్తు పై నుండి వినీత ( 19) దూకి ఆత్మహత్య ప్రయత్నం చేసింది. వెంటనే గాయాలపాలైన ఆమెను చికిత్స నిమిత్తం కేజిహెచ్ కు తరలించారు. ఈ ప్రమాద సంఘటనలో మృతి చెందిన అరుణ్ కుమార్ ఐటిఐ వరకు చదువుకొని జుమోటో లో పనిచేస్తూ మానేసాడు. అలాగే వినీత భూమాత లో విధులు నిర్వహించేదని స్థానికులు తెలిపారు. వీరిద్దరి మధ్య ఇటీవల ప్రేమ వ్యవహారం బెడిసి కొట్టడంతో ఈ ప్రమాదాలు సంభవించి ఉండ వచ్చని స్థానికులు భావిస్తున్నారు. సమాచారం అందు కొన్న పీఎంపాలెం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసుయ్ నమోదు చేసి ఎస్ఐ హరికృష్ణ దర్యాప్తు చేస్తున్నారు.



మృతుడు అరుణ్‌కుమార్



మృత్యువుతో పోరాడుతున్న వినీత



వైస్సార్ సంపూర్ణ పోషణ పథకం లో భాగంగా గర్భిణీ స్త్రీ లకు, బాలింతలకు, 72 నెలలు లోపు పిల్లల కు సరైన పోషకాహారం అందించాలని ప్రవేశపెట్టిన పథకం ను సద్వినియోగం చేసుకోవాలని జీవీఎంసీ జోన్ 3 వార్డ్ 28 వార్డ్ మహిళా సంక్షేమ కార్యదర్శి అమృత దీప్తి తెలియజేశారు. స్థానిక అంగన్వాడీ కేంద్రం లో గర్భిణీ స్త్రీ లకు బాలింతలకు పోషకాహార కిట్లను పంపిణీని పర్యవేక్షించారు.

## భీమిలి బీచ్ వద్ద స్పీడ్ బ్రేకర్లు వేయడానికి పరిశీలన

భీమునిపట్నం : భీమిలి బీచ్ వద్ద స్పీడ్ బ్రేకర్లు వేయాలని జీవీఎంసీ భీమిలి జోన్ 3వ వార్డు వైసీపీ నాయకులు మైలపల్లి షణ్ముఖరావు తదతరులు స్పీడ్ బ్రేకర్లు వేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ప్రతీ రోజూ బీచ్ కు చుట్టుపక్కల గ్రామాల నుండి వివిధ ప్రాంతాల నుండి బీచ్ అందాలను చూడడానికి బీచ్ కి వస్తూ ఉంటార నీ.ఎప్పుడూ రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో వాహన దారులు చాలా వేగంగా ప్రయాణం చేయడం వలన అనేక ఇబ్బందులు అలాగే. అప్పుడప్పుడు చిన్న చిన్న యాక్సిడెంట్ లు కూడా జరుగుతున్నాయి. ముందు జాగ్రత్తగా వాటిని అరికట్టడానికి వై సిపి నాయకులు సమాలోచన చేసి స్పీడ్ బ్రేకర్లు వేస్తే ప్రమాదాలు అరికట్టవచ్చని ఉద్దేశంతో ప్రమాద కరమైన ప్రదేశాలలో స్పీడ్ బ్రేకర్ లు వేయమని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగరావు, వాసుపల్లి కొండబాబు, కదిరి ఎల్లాజీ, వాసుపల్లి ఎల్లాజీ రావు, గుండాసు మధు నాయుడు, కోండ్రు రామ సూరప్పడు, చెల్లూరి. గౌరీ నాయుడు,. ఆర్ ప్రభాకర్ నాయుడు,బోని సంజీవ రావు, చిన్న ఎల్లాజీ, జగ్గారావు, సిహెచ్ అప్పలరాజు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రతిభతో సుసంపన్నం కావాలి

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్‌రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం : విద్యార్థులు ప్రతిభతో సుసంపన్నం కావాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం తన కార్యాలయంలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను అభినందించారు. ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఏ.వినీల్ జడ్సన్, ఎన్.సాయి చరితలు సంయుక్తంగా నాసా ప్రశంసలు పొందారు. లాక్ డౌన్ సమయంలో వీరిరువురు నాసా నిర్వహించిన ఇంటర్నేషనల్ ఏస్ట్రోనామికల్ సెర్చ్ కొలాబిరేషన్‌లో ప్రతిభ చాటారు. వీరు ప్రాధమికంగా 10 ఏస్ట్రాయిడ్స్‌ను గుర్తించారు. స్పేస్ ఇండియా నిర్వహించిన ద ఆల్ ఇండియా అస్ట్రాయిడ్ క్యాంపయిన్‌లో వీరు పాల్గొన్నారు. వీరి ప్రతిభను సానా, ఐఏఎస్‌సిలు ప్రశంసించాయి. ఈ సంవత్సరం జూలై నుంచి ఆగస్టు మాసం వీరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ లాక్‌డౌన్ సమయాన్ని పూర్తి స్థాయిలో విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నారన్నారు. నూతన ఆవిష్కరణలు దిశగా యువత పనిచేయడం మంచి పరిణామమన్నారు. వీరికి తగిన మార్గదర్శకం అందించిన ఆచార్య పి.మల్లికార్జున రావును వీసీ ప్రసాద రెడ్డి అభినందించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు మాట్లాడుతూ తమ కళాశాలలో త్వరలో స్పేస్ టెక్నాలజీ లాబరేటరీని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు అవసరమైన సహకారాన్ని తాము అందించడానికి సిద్దంగా ఉన్నామన్నారు. పూర్తిస్థాయిలో స్పేస్ టెక్నాలజీపై పరిశోధలకు తాము సహకారం అందిస్తామన్నారు.

# గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు సంపూర్ణ పోషణ పౌష్టిక ఆహారం అందజేత



భీమునిపట్నం : స్థానిక శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ వారి గుడి వద్ద ఉన్న అంగన్వాడీ కేంద్రంలో భీమిలి జీవీఎంసీ 3 వ వార్డు అభ్యర్థి మైలపల్లి భారతి షణ్ముఖరావు మరియు వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు సంపూర్ణ పోషణ పౌష్టిక ఆహారాన్ని అందించారు. అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని గర్భిణులు బాలింతలు చిన్నారులకు మంచి పౌష్టికాహారాన్ని అందజేయాలనే సహృదయంతో ఇప్పటికే అమలులో ఉన్న వైఎస్సార్ అమృత హస్తం మధ్యాహ్న భోజన పథకం బాలామృతం వైయస్సార్ బాల సంజీవని కి అదనంగా ఈ వై ఎస్ ఆర్ సంపూర్ణ పోషణ పథకానికి శ్రీకారం చుట్టారని నేటి తరంలో చాలామంది పిల్లలకు మంచి ఆహారం అందించ లేక వారిని స్కూల్లో చదివించ లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ప్రతి ఒక్కరూ చదువుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని సంకల్పంతో ఈ పథకాలను ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగరావు, బీసీ సెల్ అధ్యక్షులు వాసుపల్లి కొండబాబు, మాజీ కౌన్సిలర్ కదిరి ఎల్లాజీ, కోండ్రు రామసూరప్పడు, ఎల్లాజీ రావు, గుండాసు మధు నాయుడు, ఆర్.ప్రభాకర్ నాయుడు, గౌరినాయుడు, బోని సంజీవరావు, వాడమొదుల జగ్గారావు, సిహెచ్. అప్పలరాజు, కర్రోతు రమణబాబు మరియు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఉక్కు ఉద్యోగులకు తక్షణమే వేతన ఒప్పందం చేయాలి

- ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రిరాజశేఖర్



గాజువాక : ఉక్కు ఉద్యోగులు వేతన ఒప్పందం కోసం మూడున్నరేళ్ళుగా ఎదురు చూస్తున్నారని, తక్షణమే వేతన ఒప్పందం చేయాలని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ ఉక్కుయాజమాన్యాన్ని డిమాండ్ చేసారు. స్టీల్‌ప్లాంట్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్లాంట్‌లో కార్మికుల సంఖ్య రోజురోజుకు తగ్గిపోతుందని, కార్మికులు సంఖ్యను పెంచాలని, నిర్వాసితులకు ఉపాధి కల్పించాలన్నారు. అదే విధంగా కోవిద్ బారిన పడి మృతిచెందిన కార్మికులకు రూ.50లక్షల ఇవ్వాలన్నారు. కోవిద్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కార్ లోన్‌లు రిలీజ్ చేయాలన్నారు. భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి కార్మికులకు భద్రత కల్పించాలని, కార్మికులకు ఇన్సెంటివ్‌తో పాటు ఆర్థిక ప్రయోజనాలను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గంధం వెంకట రావు, భి.మురళీరాజు, నీరుకొండ రామ చంద్రరావు, డి.సంపూర్ణం, ఏవీకె.రాజు, ఎం.ఎస్ .ఆర్.ప్రసాద్, చిమ్మిటి అప్పలరాజు, గోపాలరెడ్డి, మంత్రిశ్రీనివాసరావు, ఎం.సత్యా రావు, డి.మోహన్, గంగవరం గోపి, ఎస్.దేముడు తదితరులు పాల్గొన్నారు.

## 49వ వార్డు అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా పోషకాహార వారోత్సవాలు



ములగాడ : జీవీయంసీ 49వ వార్డు అర్భన్-2 పరిధిలోని గుడివాడ అప్పన్న కాలనీ, దుర్గానర్, త్రినాధపురం 1,2, క్రాంతినగర్ అంబేద్కర్ కాలనీలలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో సంపూర్ణ ఆరోగ్య పోషకాహార పథకంలో భాగంగా ఈ నెల 7వ తేదీనుంచి 30వ తేదీ వరకు జరగనున్న పోషకాహార వారోత్సవాల్లో సంధర్భంగా ఇంటింట వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్భన్-2 సూపర్‌వైజర్ ఎల్.బి. సుశీల మాట్లాడుతూ పోషకాహారంపై అవగాహన చేసారు. బాలింతలు, గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలను ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మసీనమ్మ, అంగన్వాడీ టీచర్లు, జి.ద్రాక్షాయిని,బి.భారతి, సూర్యవరలక్ష్మి, జె.అర్చనకుమారి, జి.విధ్యులత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ శీరం పైడిరాజు వర్ధంతి వేడుకలు



ములగాడ : విశాఖ అర్భన్ జిల్లా తెదేపా మాజీ అధ్యక్షులు, మాజీ జీవీయంసీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, స్వర్గీయ శీరం పైడిరాజు 2వ వర్ధతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పారిశ్రామికప్రాంతం జీవీయంసీ 58వ వార్డు శ్రీహరిపురం అగ్నికులక్షత్రియ సామాజిక భవనం వద్ద కుటుంబసభ్యులు, అభిమానులు, తెదేపా నాయ కులు సమక్షంలో మంగళవారం వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా శీరం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీలకు అతీతంగా పారిశ్రామిక ప్రజలకు అనేక సేవలను శీరం అందించారని కొనియాడారు. అటువంటి మహానీయుడు మన మధ్య లేకపోవడం దురదృష్టకరంమని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం పేదలకు దుప్పట్లును పంపిణీ చేసారు. ఏకేసీ కాలనీలోని ఆనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ అర్భన్ జిల్లా తెలుగుయువత కార్యదర్శి పోతాబత్తుల శ్రీనివాస్, 59వ వార్డు తెదేపా కార్పోరేటర్ అభ్యర్థి లాలం లావణ్య, కుటుంభ సభ్యులు శీరం ఉమామహేశ్వరి, గొందేశి రాజేష్ రెడ్డి, గొందేశి అప్పన్నరెడ్డి, మనోజ్‌కుమార్, అలోక్‌వర్మ, వంశీ, పాలపాలవర్మ, పోతాబత్తుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### ఆయా కాలాల ప్రజల అనుభవాలు

ఆయా కాలాల ప్రజల అనుభవాల, భావాల, అభిరుచుల, ఇష్టానిష్టాల, సుఖదుఃఖాల, భౌతిక ఆధ్యాత్మిక విషయాల సంపుటీకర ణమే సాహిత్యం. సాహిత్యంలో అంతర్భాగాలైన పదజాలం, సామెతలు, కవిత్వం ప్రతిదానిలోను ఏదో కొంత సాంస్కృతిక విశేషం లభించవచ్చు. కాలపరిణామంలో, ఆచార సంప్రదాయాల్లో, జీవన సరళిలో ఎన్నోరకాల మార్పు లు చోటుచేసుకోవచ్చు. కొన్ని పూర్తిగా పోవచ్చు. పాక్షికంగా మారవచ్చు. కొత్తవి ప్రారంభం కావచ్చు. వీటికి పరిసర ప్రాంతీయ భాషా సాహిత్య మత వ్యాపార సంబంధాల హేతువు కావచ్చు. దాడులు కావచ్చు. పాలకసంస్కృతి ఆచారాల అనుకరణలు కావచ్చు. సాహిత్యం సంస్కృతీపరిణామాల అవగాహనకు ఆధారభూతంగా ఎలా నిలుస్తుందో వైవిధ్యభరితమైన అంశాలు మచ్చుకు కొన్ని.. ఈ పిల్ల పదహారణాల తెలుగు అమ్మాయి. పిల్ల పదం ఏనాటిది? శాతవాహన కాలంనాటి గాథాసప్తశతిలో తొలిసారి కనిపిస్తుంది. అంతకుముందే జన వ్యవహారంలో నిత్యం వాడుకలో ఉన్న పదం. అంటే ఒక పదం వెనుక వేల ఏళ్ళ చరిత్ర ఉన్నట్లే కదా. మరి పదహారణాల తెలుగు అమ్మాయి అని ఎందుకనాలి? పదిహేడు అనవచ్చు. పద్నాలుగు అనవచ్చు, 20 అణాలు అనవచ్చు కదా! నిజాం కాలంలో ఉన్న ద్రవ్య మారకం ఇది. అణా అంటే ఆరు పైసలు. 16 అణాలు అంటే 96 పైసలు. నిజాంకాలంలో 96 పైసలే రూపా యి కింద లెక్క. బ్రిటిషాంధ్రలో నూరుపైసలకు రూపాయి. బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ ముఖ్యమంత్రి అయినప్పుడు నిజాం రుపీ ని బ్రిటిష్ రూపాయిని సమానం చేశారు. అయితే జనంలో సెంట్ పర్సెంట్ (నూటికి నూరుశాతం) అనే దగ్గర పదహారణాలు అనే జాతీయమే వాడుకలో ఉంది. మనం 25 పైసలకు చారాణా (24 పైసలు) అనీ, 50 పైసలకు (48) ఆఠాణా, 75 పైసలకు (72) బారాణా అనీ వ్యవహారానికి వాడుతూ సర్దుకున్నాం. ఇది చరిత్రలోని ఒక పరిణామానికి సాక్ష్యం. ఈ రోజు పెళ్ళిలో మాంగల్యధారణ అన్నది ప్రధానాంశం. నిజానికి ముహూర్తం అంటే నిర్దేశిత సమయమేం కాదు. దాదాపు 40 నిమిషాలు ఉంటుంది. పురోహితులు సరిగ్గా మధ్యలో ముహూర్తం పెడతారు. మన సౌకర్యం కోసం కాస్త అటూ ఇటూ అయినా పరవాలేదు. ఆ మూహుర్తంలో కూడా జిలకర బెల్లం పెట్టడమే ముఖ్యం తప్ప మాంగల్యధారణ కాదు. జిలకరబెల్లం, సప్తపది, హోమం ఇవే పెళ్ళికి మూలం. మాంగల్యధారణ తర్వాత కాలంలో వచ్చిన దాక్షిణాత్య ఆచారం. దీని కాలం ఎప్పటిది అని తెలుసుకోవాలంటే సాహిత్యాధారం తోడ్పడుతుంది. తిక్కన.. ఉత్తరాభిమన్యుల వివాహంలో తలంబ్రాలు పోసుకోవడాన్ని వర్ణించాడే తప్ప మాంగల్యధారణ వర్ణించలేదు. పోతన భాగవతంలో..

మ్రింగెడువాడు విభుండని
మ్రింగెడిదియు గరళమనియు మేలని ప్రజకున్
మ్రింగుమనె సర్వమంగళ
మంగళ సూత్రంబు నెంతమది నమ్మినదో (భాగవతం.8-241)

అని స్పష్టంగా మాంగల్యధారణను చెప్పాడు. అంటే తిక్కన నాటికి లేకుండా పోతనకాలం నాటికి మధ్యలో ఈ ఆచారం వచ్చి స్థిరపడిందని ఊహించాలి. లలితా సహస్రనామం అందరూ పారాయణం చేస్తుంటారు. బ్రహ్మాండ పురాణం ఉత్తరభాగంలో లలితాసహస్రనామం ఉంది. అందులో కామేశబద్ధమాంగల్య సూత్రశోభిత కంధరా అని వస్తుంది. శివుడు పార్వతిమెడలో మంగళసూత్రం కట్టాడని భావం. బ్రహ్మాండ పురాణం గుప్తుల కాలంలో రాయబడిందంటారు. మరి అప్పుడు ఈ ఆచారం ఉందా? ఉన్నట్లు ఆధారాలు లేవు. ఎవరో భక్తాగ్రగణ్యుడు లలితాసహస్ర నామాన్ని బ్రహ్మాండపురాణంలో దూర్చడంలో విజయం సాధించాడు. ఇలా మధ్యలో చేర్చిన వాటిని ప్రక్షిప్తాలని పిలుస్తాం.

చేతులారంగ శివుని పూజింపడేని -
నోరునొవ్వంగ హరికీర్తి నుడవడేని
దయయు సత్యంబు లోనుగా దలపడేని
కలుగ నేటికి తల్లుల కడుపు చేటు..

అందరికీ తెలిసిన పోతన పద్యం ఇది. సాధారణంగా అర్థం చెప్పేస్తారు. కాని ఇందులో ఒక సంస్కృతీ విశేషాన్ని పోతన నిక్షిప్తం చేశాడని గమనిస్తే మరింత ఆనందం కలుగుతుంది. అభిషేకప్రియుడు శివుడు, కనుక శివాలయానికి వెళ్ళి శివుని నెత్తి మీద నీళ్ళు పోయాలి. ఎందుకు గరళతాపహరణార్థం. అది చేతులారంగ చేయాల్సిందే. విష్ణువు సంకీర్తన ప్రియుడు. అందుకే విష్ణువుకు సుప్రభాతాలు, సహస్రనామాదులు ఉంటాయి. అవన్నీ నోరు నొవ్వంగ చేయాల్సిందే. చేతులారంగ శివుని పూజింపడేని.. నోరు నొవ్వంగ హరికీర్తి నుడువడేని.. అంటే అభిషేకప్రియుడు శివుడు. సంకీర్తన ప్రియుడు విష్ణువు. నమస్కారప్రియుడు సూర్యుడు. స్మరణప్రియుడు దత్తాత్రేయుడు. ఆయాదేవతల అభీష్టాల ప్రకారం పూజిస్తేనే మన అభీష్టాలు నెరవేరుతాయి.

# సినీ నటుడు జయప్రకాశ్‌రెడ్డి కన్నుమూత



**మొదటి పేజీ తరువాయి**

మృతి చెందారు. కరోనా మహమ్మారి నేపథ్యంలో సినిమా షూటింగ్‌లు లేకపోవడంతో ప్రస్తుతం ఆయన గుంటూరులో నివాసం ఉంటున్నారు. జేపీది సొంతూరు కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ మండలం సిరివెల్ల. 1949, మే 8న ఆయన సిరువెల్ల గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. చిన్నప్పటి నుంచే నాటకాలు అంటే ఆయనకు బాగా ఆసక్తి. దీంతో ఆయన స్వగ్రామం నుంచి గుంటూరుకు వచ్చారు. నల్గొండ జిల్లాలో గప్‌చుప్ అనే నాటకాన్ని ప్రదర్శిస్తుండగా.. ప్రముఖ దివంగత దర్శకుడు దాసరి నారాయణరావుకు జేపీ నటన నచ్చి సినీరంగానికి పరిచయం చేశారు. 1988లో విడుదలైన బ్రహ్మపుత్రు సినిమాతో వెండితెరకు పరిచయమయ్యారు. 1997లో విడుదలైన ప్రేమించుకుందాం రా సినిమాతో ఆయనకు మంచి గుర్తింపు లభించింది.

అనంతరం సమరసింహారెడ్డి, నరసింహానాయుడు తదితర చిత్రాలతో తన విలనిజంతో ప్రేక్షకుల మదిలో నిలిచిపోయారు. రాయలసీమ యాసలో ప్రతినాయకుడిగా, కమెడియన్‌గా తనదైన ముద్ర వేశారు. కరోనా మహమ్మారి నేపథ్యంలో లాక్‌డౌన్ విధించిన నాటిన నుంచి ఆయన గుంటూరు విద్యానగర్‌లోని నివాసంలోనే ఉంటున్నారు. తెలుగు, తమిళం, కన్నడంలో సుమారు మూడు వందలకుపైగా సినిమాల్లో నటించారు. ప్రేమించుకుందాం రా, సమరసింహారెడ్డి, నరసింహనాయుడు, జయం మనదేరా, విజయరామరాజు, చెన్నకేశవ రెడ్డి, పలనాటి బ్రహ్మనాయుడు, నిజం, సీతయ్య, ఛత్రపతి, బిందాస్, గబ్బర్‌సింగ్, నాయక్, బాద్షా, రేసుగుర్రం, మనం, రెడీ, పటాస్, టెంపర్, సరైనోడు వంటి హిట్ చిత్రాల్లో నటించిన విలనిజాన్ని ప్రదర్శించడంతో పాటు కామెడీని పండించారు. ఆయన చివరిసారిగా మహేశ్‌బాబు నటించిన సరిలేరు నీకెవ్వరులో నటించారు. ఆయన మృతిపై సినీ ప్రముఖులతో పాటు అభిమానులు సంతాపం ప్రకటించారు.

ప్రముఖ సినీ, రంగస్థల నటుడు జయప్రకాష్ రెడ్డి మృతికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. జయప్రకాష్ రెడ్డి తనదైన ప్రత్యేక నటనా శైలితో అందరినీ ఆకట్టుకున్నారని ప్రధాని మోదీ తెలుగులో ట్వీట్ చేయడం గమనార్హం. "జయప్రకాష్ రెడ్డి గారు తనదైన ప్రత్యేక నటనా శైలితో అందరినీ ఆకట్టుకున్నారు . తన దీర్ఘ కాల సినీ యాత్రలో ఆయన ఎన్నో మరపురాని పాత్రలు పోషించారు. వారి మరణం సినిమా ప్రపంచానికి తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను. ఓం శాంతి" అని ప్రధాని తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

**నాటకానికి రమ్మని జయప్రకాశ్ అడిగారు: చిరు**
**'డబ్బు కోసం నటించే వ్యక్తి కాదు..'**

స్టేజ్‌పై తన నాటకం చూడటానికి రమ్మని సీనియర్ నటుడు జయప్రకాశ్ రెడ్డి అడిగారని అగ్ర కథానాయకుడు చిరంజీవి గుర్తు చేసుకున్నారు. ఆయన హఠాన్మరణం కలచివేసిందని పేర్కొన్నారు. 'జయప్రకాశ్ రెడ్డి మృతి సినీ పరిశ్రమకి తీరని లోటు. జయప్రకాశ్ రెడ్డి గారితో నేను ఆఖరిగా 'ఖైదీ నెంబర్ 150'లో నటించా. 'నాటక రంగం నన్ను కన్నతల్లి.. సినిమా రంగం నన్ను పెంచిన తల్లి.. అందుకే ఇప్పటికీ శని, ఆది వారాల్లో షూటింగులు పెట్టుకోనండి. స్టేజ్ మీద ప్రదర్శన ఇస్తుంటా. మీరెప్పుడైనా రావాలి..' అని అడిగేవారు. ఆ అవకాశాన్ని నేను పొందలేకపోయా. సినిమాల్లో రాయలసీమ ఫ్యాక్షనిస్ట్ అంటే మొదట గుర్తొచ్చేది జయప్రకాశ్ రెడ్డి గారే. తనకంటూ ఒక ప్రత్యేకమైన ట్రెండ్ సృష్టించుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలి. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నా' అని చిరు ట్విటర్‌లో పోస్ట్ చేశారు. ప్రముఖ దర్శకులు ఎస్. రాజమౌళి, వి.వి. వినాయక్, కథానాయకులు అల్లు అర్జున్, రామ్, కథానాయిక రకుల్‌ప్రీత్ సింగ్ తదితరులు కూడా సంతాపం తెలుపుతూ ట్వీట్లు చేశారు.

**దిగ్భ్రాంతి చెందా: పవన్ కల్యాణ్**

'ప్రముఖ నటుడు జయప్రకాశ్ రెడ్డి గారి మరణం దిగ్భ్రాంతి కలిగించింది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. ఆయన కుటుంబానికి నా తరపున, జనసేన పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. రాయలసీమ మాండలికాన్ని పలకడంలో తనదైన బాణీని జయప్రకాశ్ రెడ్డి గారు చూపారు. నాటక రంగం నుంచి వచ్చిన ఆయన ప్రతినాయకుడిగా, హాస్య నటుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ప్రేక్షకుల్ని మెప్పించారు. 'గబ్బర్ సింగ్'లో పోలీస్ కమిషనర్‌గా ఆయన నటించారు. పాత్ర ఏదైనా చక్కగా ఒదిగిపోయేవారు. చిత్ర రంగంలో ఎంత బిజీగా ఉన్నా నాటక రంగాన్ని మాత్రం మరువలేదు. తెలుగు సినీ, నాటక రంగాలకు జయప్రకాశ్ రెడ్డి గారు లేని లోటు తీరనిది'

**ఆయనతో పనిచేయడం గొప్ప అనుభవం: రాజమౌళి**

'జయప్రకాశ్ రెడ్డి గారి హఠాన్మరణం గురించి విని షాక్ అయ్యా, బాధపడ్డా. ఆయనతో కలిసి పనిచేయడం గొప్ప అనుభవం. గత కొన్ని దశాబ్దాలుగా మీదైన శైలిలో మధురమైన కమెడియన్ పాత్రలు, విలన్ పాత్రలు పోషించి మాకు వినోదం పంచినందుకు ధన్యవాదాలు సర్. మీ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా.

## బిగ్‌బాష్‌లోకి యువరాజ్‌సింగ్!

సిడ్నీ : ఆస్ట్రేలియా టీ20 లీగ్ బిగ్‌బాష్ లీగ్(బీబీఎల్)లో ఆడనున్న తొలి భారత క్రికెటర్‌గా స్టార్ ఆల్‌రౌండర్ యువరాజ్‌సింగ్ నిలువనున్నాడు. బీబీఎల్‌లో ఆడేందుకు యువీ ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తున్నది. ప్రపంచకప్‌ల హీరో యువీ కోసం క్రికెట్ ఆస్ట్రేలియా(సీఏ) ఓ ఫ్రాంచైజీని కూడా ఎంపిక చేసే పనిలో ఉన్నట్లు సమాచారం. భారత్‌కు చెందిన పలు వురు మహిళా క్రికెటర్లు ఇప్పటికే బీబీఎల్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఐతే బీసీసీఐ నిబంధనల ప్రకారం అంతర్జాతీయ లేదా దేశీయ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పిన ఆటగాళ్లు మాత్రమే విదేశీ లీగుల్లో ఆడేందుకు అనుమతి ఉన్నది. గతేడాది అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన యువీ..బీసీసీఐ నుంచి ఎన్‌వోసీ తీసుకొని ఇప్పటికే కెనడా టీ20 లీగ్, టీ10 వంటి టోర్నీల్లో పాల్గొన్నాడు. 38 ఏండ్ల భారత మాజీ క్రికెటర్ కోసం ఫ్రాంచైజీని వెతికేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా ప్రయత్నిస్తోందని యువరాజ్ మేనేజర్( డబ్ల్యూ స్పోర్ట్స్, మీడియా) జేసన్ వార్న్ ధ్రువీకరించారు. అతని కోసం ఓ టీమ్‌ను ఎంపిక చేసేందుకు సీఏతో కలిసి పనిచేస్తున్నామని వార్న్ పేర్కొన్నారు. బీబీఎల్‌లో భారత ఆటగాళ్లు పాల్గొనాలని ఆస్ట్రేలియా క్రికెటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షేన్ వాట్సన్ ఆకాంక్షించాడు.

## సమకవి సమయం

### 'నిషేధం - నిశ్శబ్దం'

జౌరారా సిద్ధూ! ఓరేరే సిద్ధూ
వినరా! .. వినరా సిద్ధూ!
ఈ సింగినాదం... సింధిగ్గం
వినరా!.. వినరా సిద్ధూ
సిద్ధూ.. సిద్ధూ... సిద్ధూ!
ధూమపాన నిషేధపు చమక్కులు
వినార!.. వినార సిద్ధూ!
పొగాకు పండించేవాడికి లేదంటరా!
నిషేధం... సిద్ధూ! ...॥జౌ॥
పొగాకు సంబంధిత పదార్థాలు
అమ్మోవారికి లేదంటరా!
నిషేధం.. సిద్ధూ!
ధూమపానం పదార్థాలు సేవించే వారికి
ఉందంటరా!
నిషేధం... సిద్ధూ!
రైల్లో.. బస్సుల్లో పొగాకు పదార్థాలు
సేవించరారంటరా

నిషేధం... సిద్ధూ!
బహిరంగ ప్రదేశాలలో పొగత్రాగరాదంటరా!
నిషేధం.. సిద్ధూ!
...॥జౌ॥
బ హిరంగ ప్రదేశాలలో పొగత్రాగరాదంటరా!
నిషేధం... సిద్ధూ!
పొగ త్రాగాలనుకుంటే;
లేవంట్రిన్‌లలో తల్పులు బడాయించి
త్రాగి - తాగి రక్తం క్రక్కి... క్రక్కి చచ్చినా తప్పా!
నీలాంటి పొగ త్రాగే సిద్ధు లేదందరు చచ్చినా
తప్పా
పొగాకు నిషేధం లేదు రా సిద్ధూ!
ఇది ఓ జనాభా నియంత్రణే సిద్ధూ!
ప్రభుత్వ జనాభా నిండేదెలా సిద్ధూ!
...॥జౌ॥


... రచయిత
ఎల్ సిద్ధు

## సచివాలయ ఎం.ఎస్.కె లు చుక్కలు చూపిస్తున్నారు...



విశాఖపట్నం : సచివాలయ ఎం.ఎస్.కెలు తమకు చుక్కలు చూపిస్తున్నారని అంగన్వాడీ ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. నిత్యం ఎదో ఒక సాకు చెప్పి తమను సచివాలయం చుట్టూ ప్రదక్షణలు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ఉన్నతాధికారు చెప్పిన సమయానికి లబ్ది దారులకు అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందిస్తున్న " టి.హెచ్ .ఆర్ " పంపిణీ చెయ్యాల్సి వుంటే అలా కుదరదని తాము ప్రభుత్వ ఉద్యోగులమని తాము చెప్పిన విదంగా నడుచుకోవాలని తాము చ్చెప్పిన సమయానికే లబ్దిదారులకు " టి.హెచ్ .ఆర్ " పంపిణీ చేయాలని లేని పక్షంలో మీపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామంటూ వాట్స్ యాప్ లో బెదిరింపు సందేశాలు పంపిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైయస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో బాగంగా ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం లబ్దిధారులైన గర్భిణి , బాలింతలకు " టి.హెచ్ .ఆర్ " అందించాల్సి వుంది .ఇవిషయమై జీవీఎంసీ 34 వ వార్డు పరిధి లక్ష్మి నారాయణ పురం -2 అంగన్వాడీ వర్కర్ సంబందిత 256 సచివాలయం ఎం .ఎస్ .కె " ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్న టి.హెచ్ .ఆర్ " పంపిణీ కార్యక్రమంలో హాజరు కావాల్సింది గా కోరింది. అయితే తాము ప్రభుత్వ ఉద్యోగులమని సమయం మీరు చెప్పడం కాదని 10 .30 గంటలకు " టి.హెచ్ .ఆర్ " పంపిణీ నిర్వహించాలని ఎం .ఎస్ .కె ఆదేశించింది . దింతో ఎం .ఎస్ .కె ఎంతకీ రాకపోవడంతో అంగన్వాడీ వర్కర్ లబ్ది దారులకు 'టి.హెచ్ .ఆర్' పంపిణీ చేసింది. దీంతో ఆగ్రహించిన ఎం .ఎస్ .కె సచివాలయం అడ్మిన్ తో కలసి అంగన్వాడీ కేంధ్రంలో రికార్డులు తనిఖీ చేపట్టారు. క్యాష్ మొబైల్ తీసుకొని సచివాలయం కార్యాలయానికి రావాలని హుకుం జారీ చేశారు.. వాస్తవానికి సచివాలయం ఎం .ఎస్ .కె అంగన్వాడీ కేంద్రాలని పరిశీలించి లబ్ది దారుల వద్ద అభిప్రాయాలు సేకరించి పిర్యాదులు వస్తే సంబందిత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళాలి తప్పితే కొన్ని చోట్ల తామే అంత అన్నట్లుగా సచివాలయం సిబ్బంది వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి . సచివాలయం ఎం .ఎస్.కె తీరుపై జోనల్ అధికారి పిర్యాదు చేస్తానని అంగన్వాడీ కార్యకర్తలు అంటున్నారు.

## భారత్‌లో త్వరలోనే హెర్డ్ ఇమ్యూనిటీ!



న్యూఢిల్లీ: ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న కరోనాకు భారత్ చెక్ చెప్పబోతున్నదా? త్వరలోనే హెర్డ్ ఇమ్యూనిటీ సాధ్యమేనా దీంతో టీకా వచ్చేలోపు కొవిడ్ వ్యాప్తి కొంతమేర తగ్గనుందా అంటే నిపుణులు అవుననే సమాధాన మిస్తున్నారు. దేశంలో కొవిడ్-19 నుంచి కోలుకున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. వారందరిలో ఈ వ్యాధికి వ్యతిరేకంగా ప్రతిరోధకాలు (యాంటీబాడీస్) అభివృద్ధి చెందుతున్నాయి. ఎంత మందిలో యాంటీబాడీస్ అభివృద్ధి చెందాయని తెలుసుకునేందుకు చేస్తున్న సెరో (సెరోలాజికల్)సర్వేలో శుభవార్తలు తెలుస్తున్నాయి. 'హెర్డ్ ఇమ్యూనిటీ'అంటే..? : ఏదైనా ఒక వ్యాధి జనాభాలోని ఒక పెద్ద భాగంలో వ్యాపిస్తే, మనుషుల్లోని ఇమ్యూనిటీ పవర్ (రోగనిరోధక శక్తి) ఆ వ్యాధి వ్యాపించకుండా అడ్డుకునేందుకు సాయం చేస్తుంది. అంటే, జనాభా ఆ వ్యాధితో పోరాడి పూర్తిగా కోలుకోగలరు. వారు ఆ వ్యాధి నుంచి రక్షించబడతారు. వారిలో రోగ నిరోధక లక్షణాలు అభివృద్ధి చెందుతాయి. వారిలో ఆ వైరస్‌ను తట్టుకోగలిగే 'యాంటీ-బాడీస్' తయారవుతాయి.

'హెర్డ్ ఇమ్యూనిటీ' ఎలా జరుగుతుంది? : క్రమంగా జనం 'ఇమ్యూన్' అయ్యే కొద్దీ, వైరస్ వ్యాపించే ప్రమాదం కూడా తగ్గుతూ ఉంటుంది. దానివల్ల కరోనా రానివారికి, ఆ వ్యాధికి ఇమ్యూన్ కాని వారికి పరోక్షంగా రక్షణ లభిస్తుంది. అమెరికా హార్ట్ అసోసియేషన్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎడ్వర్డ్ శాంచెజ్ దీన్ని చక్కగా వివరించారు. ఒక మనుషుల గుంపు(ఇంగ్లిష్‌లో హెర్డ్)లో ఎక్కువ శాతం మంది వైరస్ నుంచి ఇమ్యూన్ అయిపోతే, అది వారి మధ్యలో ఉన్న వారి వరకూ చేరడం చాలా కష్టం అవుతుంది. అంటే, ఒక పరిమితి తర్వాత దాని వ్యాప్తి ఆగిపోతుంది. కానీ, ఆ ప్రక్రియకు సమయం పడుతుంది. దానితోపాటు ఏదైనా టీకా వేసే కార్యక్రమం సాయంతో అత్యంత సున్నితమైన వ్యక్తులు కూడా సురక్షితంగా ఉన్నారని నిర్ధారణ అయినప్పుడు దానిని హెర్డ్ ఇమ్యూనిటీగా భావిస్తారు.

## వాహనాలు చోరీ చేస్తూ విక్రయిస్తున్న యువకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు





కంచరపాలెం : ద్విచక్ర వాహనాలు చోరీ చేస్తూ విక్రయ ఇస్తున్న ఇద్దరు యువకులను ఎయిర్ పోర్టు జోన్ క్రైం పోలీసు లు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబందించి ఎయిర్ పోర్టు జోన్ క్రైం మన్మథరావు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి.

ఇటీవలే ఎన్ఏడీ కూడలి వద్ద చోరీ కి గురౌతున్న ద్విచక్ర వాహనాలు ఎన్ .ఏడీ కూడలి సుసర్ల కోలని వద్ద అమ్మకాలు జరుగుతున్నాయన్న పక్క సమాచారంతో ప్రత్యేక నిఘా పెట్టి ద్విచక్ర వాహనాలు చోరీ చేస్తున్న ఎన్ .ఏడీ గాంధీనగర్ ప్రాంతానికి చెందిన పూదిలోపు శివ (30) , పెందుర్తి సబ్బవరానికి చెందిన ద్విచక్ర వాహనం మెకానిక్ వెంకట రత్నం (30) లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాదీనం చేసుకున్న ఎయిర్ పోర్టు జోన్ క్రైం పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

చోరీ కి గురైన వాహనాలను కొనుగోలు చేయవద్దు.చోరీకి గురైన వాహనాలను కొనుగోలు చేసి మీరు ముద్దాయిలుగా మారవద్దని ఎయిర్ పోర్టు జోన్ క్రైం మన్మథరావు విజ్ఞప్తి చేశారు.

పాత వాహనాలు కొనుగోలు చేసిన వాహన పత్రాలను ఒకటి రెండు సార్లు పరిశీలన చేసుకోవాలని సూచించారు.

లేని పక్షంలో చోరీ కి గురైన వాహనాలను కొనుగోలు చేస్తే మీరు ముద్దాయిలుగా మారే అవకాశముందని వివరించారు .

### ఎస్‌వీఎల్‌ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ జి.నాగలక్ష్మి ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహణ

భీమునిపట్నం : స్థానిక ఎస్‌వీఎల్‌ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.నాగలక్ష్మి ఆధ్వర్యం లో సెమినార్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ గ్లోరీ దయా కుమారి మాట్లాడుతూ అక్షరాస్యత ను పెంపొందించడము మన అందరి కర్తవ్యం అని అలాగే ప్రతీ ఒక్కరు విద్య యొక్క అవశ్యకతను మరియు విద్యవలన ఆర్థిక పురోభివృద్ధి జరుగుతున్నది అని దీని ద్వారా మనదేశం వెళ్ళగలదని తెలియజేశారు. విద్య యొక్క అవశ్యకతను దృష్టి లో ఉంచుకొని రాష్ట్రాన్ని మరింతగా విద్య తో రాణించే విధంగా మన ముఖ్యమంత్రి ఎన్నో పథకాలు విద్యార్థిని విద్యార్థు లకు అమలులోనికి తెస్తున్నారని అన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని. విద్యార్థులు పాల్గొన్నారు.

### కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రేపు ఉట్టి ఉత్సవం

భీమునిపట్నం : భీమిలి సాగర తిరుమల క్షేత్రం, శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రేపు అనగా గురువారం సాయంత్రం 5.30 గం.కు వైష్ణవ శ్రీకృష్ణాష్టమి సందర్భముగా శ్రీ కృష్ణ భగవానునికి ద్వాదశ అర్చన, మరియు ద్వాదశ కృష్ణ ప్రతిమలతో విశేషముగా ఉట్టి ఉత్సవం, జరుగునని శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ సంక్షేమ సంఘం సభ్యులు తెలిపారు.ఈ కార్య క్రమాని కి భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించ మని కోరారు.

# జగనన్న అడుగుజాడల్లో... తమ్ముడు 'విల్లూరి' భాస్కరరావు



విశాఖపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న అడుగుజాడల్లో.. తమ్ముడు విల్లూరి భాస్కర రావు నడుస్తున్నారు. ఆయన ఆదర్శాన్ని అందిపుచ్చుకొని నిరుపేద కుటుంబాల కోసం భారీ స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన తండ్రియైన స్వర్గీయ మాణిక్యాల రావు వర్ధంతి సందర్భంగా రెండు రోజుల పాటు ఘనంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నిరుపేద వృద్ధులకు పండ్లు, రొట్టెలు, భోజనాలు, బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. వృద్ధులు కరోనా బారిన పడకుండా.. సంరక్షించేందుకు.. మాస్కులు, సబ్బులు పంపిణీ చేశారు. కరోనా మహమ్మారి కారణంగా జీవనోపాధి కోల్పోయి కుటుంబాలతో అవస్థలు పడుతున్నా నిరుపేద కుటుంబాలకు కూరగాయలు పంపిణీ చేశారు. నిరుపేద వృద్ధులు, పేద ప్రజలు ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో... లాక్ డౌన్ ప్రారంభం నుంచి నేటి వరకుపెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వేలాది నిరుపేద కుటుంబాలకు.. బియ్యం, నిత్యావసర వస్తువులు, కూరగాయలు, మాస్కులు, శానిటైజర్లు, పండ్లు, సబ్బులు, రొట్టెలు, బిస్కెట్ ప్యాకెట్లు, దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని వెల్లడించారు.. సేవా కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగిస్తామని తెలియజేశారు.

# సంపూర్ణ పోషణతో లబ్ధిదారులకు ఎంతో మేలు

**- ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు**



దేవరాపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు ఎంతో మేలు జరుగుతుందని ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు అన్నారు. దేవరాపల్లిలో ఆర్ బి కె కేంద్రం వద్ద ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని ప్రారంభించారు. ఐసిడిఎస్ పిఒ ఆర్. ఉమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ పథకం ద్వారా మండలంలో అంగన్వాడీ పరిధిలో ఉన్న 2814 మందికి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న కానుక అందుకోవడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం గర్భవతి, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కానుకలను పంపిణీ చేశారు. పిఒ ఉమాదేవి మాట్లాడుతూ కె.కోటపాడు ప్రాజెక్ట్ పరిధిలో 6219 మంది కి వైయస్ఆర్ సంపూర్ణ పోషణ అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు,డాక్టర్. వరదపురెడ్డి సింహాచలం నాయుడు, ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి, ఈఒ పిఆర్డి ఎం. రాధిక ఐసిడిఎస్ సూపర్ వైజర్లు డి. అరుణ శ్రీ, కె.హైమావతి, అంగన్వాడీ కార్యకర్తలు వరలక్ష్మి, రమణమ్మ, చెల్లాయమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి పలు సంక్షేమ కార్యక్రమాలు



మాట్లాడుతున్న వెలుగు ఏపిఎం గోవిందరావు

గొలుగొండ : మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని గొలుగొండ వెలుగు ఏపిఎం గోవిందరావు సూచించారు. మంగళవారం గొలుగొండ మండలం గుండుపాల గ్రామం లో డ్వాక్రా గ్రూప్ సభ్యులతో నిర్వహించిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11న గుండుపాలలో నిర్వహించే వైయస్సార్ ఆసరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. ఈ మాఫీ సొమ్మును నాలుగు దఫాలుగా నేరుగా సంబంధిత డ్వాక్రా గ్రూప్ సభ్యుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయడానికి చర్యలు తీసుకుందన్నారు. డ్వాక్రా గ్రూప్ సభ్యులు సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ రాజబాబు, వైసీపీ నేత రామకృష్ణ పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ పర్యటన

కొయ్యూరు : ఈ నెల 9వ తేదీన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కొయ్యూరు మండంలో పర్యటిస్తారని వైసిపి మండల అధ్యక్షులు సుమర్ల సూరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే పర్యటనలో భాగంగా కొయ్యూరు నుంచి మంప వరకూ బిటి రోడ్డు, కొయ్యూరు నుంచి రేవళ్ల మీదుగా బందమామిడిళ్ల వరకూ రహదారి నిర్మాణాల కార్యక్రమాలను ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి..

మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కరోనా జాగ్రత్తలు పాటిస్తూ హాజరు కావాలన్నారు.

# లాటరీ పద్ధతిలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలు ప్రవేశాలు



పాడేరు : ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూలు ప్రవేశాలను పారదర్శకంగా లాటరీ విధానంలో ఎంపిక చేస్తు న్నామని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి డా. వెంకటేశ్వర్ సలిజాముల వెల్లడించారు. ఐటిడి ఏ పరిధిలోని జి.కె. వీధి, ముంచింగ్ పుట్టు (పెదబయలు), డుంబ్రిగుడ (అరకువేలీ) చింతపల్లి ఏకలవ్య పాఠశాలలో 6వతరగతి ప్రవేశాలకు మంగళవారం ఐటిడి ఏ సమావేశ మందిరంలోప్రాజెక్టు అధికారి చేతులమీదగా లాటరీ తీసారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు లాటరీ విధానంలో ఎంపిక చేసి ప్రవేశాలు కల్పించాలని సంబంధిత ప్రిన్సిపాల్స్ ను ఆదేశించారు. ప్రతీ పాఠశాలలో 60 సీట్ల చొప్పున నాలుగు ఏకలవ్య పాఠశాలలో 240 సీట్లు అందుబాటులో ఉన్నాయని గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు జి. విజయకుమార్ చెప్పారు. 240 సీట్లకు లాటరీ ద్వారా విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక చేస్తున్నామన్నారు. పి విటిజిలకు 70 శాతం, గిరిజన తెగలకు 20 శాతం, ఎస్,సి, బిసి, ఓసిలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జి.కె. వీధి ప్రిన్సిపాల్ ఎం. వి. రమణ, చింతపల్లి ప్రిన్సిపాల్ బి. అన్నామణి, ముంచింగ్ పుట్టు ప్రిన్సిపాల్ జి.గణేష్, డుంబ్రిగుడ ప్రిన్సిపాల్ ఎ. సన్యాసి నాయుడు, గురుకులం సూపరిండెంట్ విజయ తదితరులు పాల్గొన్నారు.

# పాడిరైతుల సంక్షేమానికి హెరిటెజ్ డెయిరీ కృషి

**మేనేజర్ కూండ్రపు శేషు**



అచ్యుతాపురం : పాడిరైతుల సంక్షేమానికి హెరిటెజ్ డెయిరీ నిరంతరం కృషిచేస్తుందని డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. మామిడివాడ గ్రామానికి చెందిన పాడిరైతు ఎన్ రామారావు మృతి చెందడంతో మృతిని కుటుంబానికి చెందిన నామిని లక్ష్మీ కి భీమా పరిహారం రూ.50 వేలు చెక్ ను మేనేజర్ కూండ్రపు శేషు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరిటెజ్ డెయిరీలో సభ్యత్వం కలిగిన ప్రతి ఒక్క రైతుకు భీమా పరిహారం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాలసంఘం అధ్యక్షుడు కె కోటేశ్వరరావు, కె నాగరాజు, బి అప్పారావు తదితర రైతులు ఉన్నారు.

# 'సంపూర్ణ పోషణ' పిల్లలకు వరం



విశాఖపట్నం : అర్బన్-2 ప్రాజెక్టు మద్దిలపాలెం సెక్టారు.. కెఆర్ఎం కాలనీ-1 అంగన్వాడీ కేంద్రంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణలో భాగంగా మాతాశిశు మరణాలను తగ్గించుటకు మన ప్రభుత్వం వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ప్రవేశపెట్టిందని ఆర్.సుబ్బలక్ష్మి అవగాహన కల్పించి, తదుపరి బియ్యం, పప్పు, నూనె, గుడ్లు, పాలు, బాలామృతం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డబ్ల్యూపిఎస్ సిహెచ్.అలేఖ్య, గర్భిణీలు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా సాగుతున్న నాడు-నేడు పనులు






అనంతగిరి : మనబడి నాడు నేడు పనులు వేగంగా చేయిస్తున్నట్లు గుమ్మ కోట ప్రిన్సిపల్. వేణుప్రసాద్ తెలిపారు ఏజెన్సీలో అందరూ చదువుకోవాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎంతో ఉత్సాహంతో మనబడి నాడు నేడు అనే కార్యక్రమాన్ని మొదలు పెట్టి రాష్ట్రం మొత్తం మీద ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఉండేలాచేయాలని పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చేయాలని విద్యార్థులు ఆరోగ్యం ఉండేందుకు మంచి ఆహారము, సదుద్దేశంతో ముఖ్యమంత్రి పిలుపు నివ్వడం తో గుమ్మకోట ప్రిన్సిపాల్ వేణుప్రసాద్ నాడు నేడు కార్యక్రమాలు చేపట్టారు నాడు-నేడు కార్యక్రమం చాలా ప్రెస్టేజ్ గా ఉన్నతమైన విద్యా లయంగా రూపొందించాలని కృతనిశ్చయంతో ఉపాధ్యాయు లందరము కలసికట్టుగా అభివృద్ధికి పాటుపడుతున్నామని ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని ఆయన తెలిపారు.




గత నెల 20వతేదీనుండి నిరవధికంగా టూల్స్ డౌన్ చేస్తున్న కాంట్రాక్టర్లు గౌరవ కమిషనర్ డాక్టర్ సృజన, జీవీఎంసీ కాంట్రాక్టర్ల అసోసియేషన్ అధ్యకులు వి.సత్యనారాయణతో జరిపిన చర్చలు ఫలించాయి. అనంతరము మంగళవారం జీవీఎంసీ లో కాంట్రాక్టర్లు సమావేశములో కమిషనర్ ఇచ్చిన హామీ మేరకు టూల్స్ డౌన్ విరమించాలని సభ్యులు సమావేశములో తీర్మానం చేశారు. రేపటినుండి యథావిధిగా జీవీఎంసీలో పనులను ప్రారంభిస్తామని సభ్యులు తెలిపారు. ఈ సమావేశములో గౌరవ అధ్యక్షులు రాజన వెంకటరావు, అధ్యక్షులు వి సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి గొంప చంద్రమౌళి, ఉపాధ్యక్షులు రంది సాదూరావు, సీనియర్ కాంట్రాకర్స్ నారాయణరెడ్డి, వైవి ప్రసాద్, నారాయణరావు, నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

# కేడిపేట అల్లూరి పార్కులో వాలంటీర్ల సమావేశం



సమావేశమైన వాలంటీర్లు

కొయ్యూరు : కేడిపేట అల్లూరి పార్కులో మంగళవారం కొయ్యూరు మండల వాలంటీర్లు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు. ప్రతీ వారం లేదా 15 రోజులకొకసారి సచివాలయంలో వాలంటీర్లు, గ్రామం లోని ప్రజలతో వాలంటీర్ పనితీరు గురించి చర్చించడం జరుగుతుం దని, ఒక్కొక్క వాలంటీర్ ఒక రోజుకి ఒక రూపాయి అలా నెలకు రూ.30లు యూనియన్ ఇవ్వాలని నిర్ణయించారు. అవినీతి అనేది ఎక్కడా జరగకుండా చూడా లన్నారు. అనంతరం వాలంటీర్ జిల్లా ఉపాధ్యక్షులుగా గెమ్మెలి రమేష్, మండల ఉపాధ్యక్షులుగా మర్రి అర్జున్‌రెడ్డి, మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్రీను, సుధీర్‌లను ఎన్నుకున్నారు.



స్థానిక 29వ వార్డు వైస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థి ఉరికిటి నారాయణరావు ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి కొత్తగా (వైస్సార్ సంపూర్ణ పోషణ పథకం, వైస్సార్ సంపూర్ణ పోషణ పథకం ప్లస్) ప్రవేశ పెట్టిన సందర్భంగా బీచ్ రోడ్, రైల్వేస్టేషన్ రోడ్‌లో ఉన్న బెగ్గర్స్ కు సుమారు 100 మందికి రాత్రి భోజనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు వైస్సార్సీపీ నాయకులు కండిపిల్లి సతీష్, చోలంగి శేఖర్, పీతల సింహాచలం, నాని, విజయ్, చంద్రశేఖర్, మణి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం పిల్లలకు భేష్



విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంలో భాగంగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ, పోషణ ప్లస్ పథకా లను అమలు చేస్తుండడం హర్షణీయమని, ఛైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్య క్షుడు డాక్టర్ గొండు సీతారాం అన్నారు. మంగళవారం విడు దల చేసిన పత్రిక ప్రకటనలో సీతారాం మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 30.16 లక్షల మంది చిన్న పిల్లలు,గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారం లోపం సమస్యలను అధిగమించే రామ బాణం వంటి అందరు మెచ్చుకునే పథకమన్నారు. ప్రధానంగా పౌష్టికాహారం లోపం వల్ల పిల్లలు, తల్లులు, వారి మెదడు, వివిధ ఆలోచన సరళులపై పెను ప్రభావం చూపించడం వల్ల దేహం పై బయటకు కనిపించని వ్యాధులు, పిల్లల చదువులపై అనాసక్తి, మానసిక దృఢత్వం లేకపోవడం వంటి ఎన్నో దీర్ఘకాలిక సమస్యలు ఏర్పడి మొత్తం జీవితాలే మసకబారే పెను ముప్పు ఏర్పడే అవకాశం ఉండేదని అన్నారు. వీటన్నింటినీ ప్రత్యేక కోణంతో పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం 1.863.11 కోట్ల రూపాయల బడ్జెట్ తో రూపకల్పన చేసి పేద, బడుగు, బలహీన వర్గాలకు కొండంత అండనిచ్చే భరోసా అందించే వినూత్న పథకం అని కొనియాడారు.

ఈ పథకం నిరంతర ప్రజా ప్రతినిధులు, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, అనుబంధ ప్రభుత్వ శాఖల పర్య వేక్షణ ద్వారానే విజయవంతం కాగలదన్నారు.

ఈ పథకం అమలుకు ప్రత్యేక దృష్టిని సారించిన ముఖ్య మంత్రి జగన్మోహన్రెడ్డి, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత తో పాటు ఉన్నతాధి కారు లకు ఛైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (సీఆర్పీ ఎఫ్) తరపున ప్రత్యేక ధన్య వాదాలు తెలుపుతున్నా మని సీతారాం అన్నారు.

# నాగవంశీయుల కు ప్రత్యేక కార్పొరేషన్ దిశగా సిఎం పరిశీలించడం హర్షనీయం

భీమునిపట్నం : నాగవంశీయులకు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చ్తేసే దిశగా రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పరిశీలన చేయడం హర్షనీయమనీ రాష్ట్ర నాగ వంశం సంక్షేమ సంఘం మాజీ కార్యదర్శి, బాసర త్రిబుల్ ఐటీ మాజీ డైరెక్టర్, ప్రొఫెసర్ రాంబుక్త కన్నారావు చెటప్పారు. విల్లేకరులతో ఆయన మాట్లాడుతూ నాగవంశీయుల కులస్తులు దశాబ్దాలుగా రిజర్వేషన్లు అమలు, తదితర న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం, ప్రత్యేక కార్పొరేషన్ వంటివాటి కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నారనీ అన్నారు.అందులో ఓ భాగమైన ప్రత్యేక కార్పొరేషన్ అంశం ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెరవేర్చే దిశగా పరిశీలించడం కొంతవరకు ఆనందంగా ఉందని చెప్పారు. తామంతా దశాబ్దాల కాలంగా నాగ వంశీయుల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలను నిర్వహించామనీ, గత 30, 40 సంవత్సరాలుగా నాగ వంశం కులాన్ని బిసి "డి" గ్రూపు నుండి బిసి "ఎ" కు మరియు నాగవంశీయులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయటలో విశేష కృషి దాల్చిన నాగవంశీయులకు, నాగ వంశీయుల మన్ననలను పొందిన వ్యక్తులను, రాష్ట్ర నలుమూలల గ్రామ, మండల మరియు జిల్లాలో నాగవంశీయుల స్థితి గనులను తేల్చిన వ్యక్తులకు, వైసీపీ అభివృద్ధి కి ప్రారంభం నుండి నేటి వరకు కృషి చేసిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని,అలా ఇవ్వడం వలన అటు కులాభిమానాన్ని, ఇటు పార్టీ బలోపేతం అయ్యేటట్లు జరుగుతుందని ఆయన తెలిపారు.

# కలిగొట్లలో రెండు పాజిటివ్ కేసులు నమోదు



దేవరాపల్లి : మండలంలోని వేచలం పి హెచ్ సి పరిధిలోని కలిగొట్ల గ్రామంలో మంగళ వారం రెండు కరోనా పాజిటివ్ కేసులు నమోదైనట్లు స్థానిక వైద్యాధికారి బి.హారిక తెలిపారు.

వీరిని వి.మాడుగుల సిసి క్వారెంటెన్ కు తరలిం చారు. దీనితో మొత్తం 43 కేసులు వచ్చాయన్నారు.

# బిపిసియల్ ప్రైవేటీకరణను ఆపాలి

-సిఐటియు




గాజువాక : కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న ప్రవేటీకరణ, పారిశ్రామిక,కార్మిక విధానాలకు వ్యతిరేకంగంగా దేశవ్యాప్తి పిలుపులో భాగంగా ఈనెల 7, 8వ తేదీలలో బిపిసియల్ ఉద్యోగులు చేపట్టిన దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా సిఐటీయు ఆందోళన బాటపట్టింది. ప్రభుత్వ రంగంలో ఉన్న సమురు సంస్థలను పూర్తిగా ప్రవేటీకరించాలనే మోడీ సర్కార్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పాతగాజువాక కూడలిలో మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు సుబ్బారావు మాట్లాడుతూ లాభాల బాటలో పయనిస్తున్న బీపీసియల్ వంటి చమురు సంస్థలను బహుళజాతి సంస్థలకు కట్టబెట్టాలన్న నిర్ణయం దుర్మార్గమని మండిపడ్డారు. ఇలాంటి నిర్ణయాలతో పెట్రోల్, డీజిల్ ధరలపై ప్రభుత్వ నియంత్రణ పోయి ప్రజలపై పెనుభారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేసారు. ప్రవేటీకరణ విధానాలను వెనక్కి తీసుకోకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటీయు నాయకులు రాంబాబు, కిరీటం, రమణ, సంతోషం, అప్పారావు, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# విశాఖలో సేఫ్టీ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ డిజిటల్ సెంటర్ ప్రారంభం



రాష్ట్ర రవాణా మరియు సమాచార శాఖా మాత్యులు పేర్ని నాని మంగళవారం సాయంత్రం విశాఖపట్నం ఉప రవాణా కమిషనరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సురక్షిత డ్రైవింగ్ శిక్షణా కేంద్రాన్ని "వర్చువల్" విధానంలో కమిషనరు రవాణా శాఖ వారి కార్యాలయము అమరావతి నుండి ప్రారంభించారు.

కంచరపాలెం : వాహనాన్ని నడిపే ప్రతి ఒక్కరు సురక్షిత డ్రైవింగ్ విధానాలపై అవగాహన కలిగి ఉండాలని రవాణా మరియు సమాచార మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) పేర్కొన్నారు. ఈ మేరకు మాధవధార లోని రవాణా శాఖ కార్యాలయం లో రవాణా శాఖ మరియు హెూండా సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన సురక్షిత డ్రైవింగ్ శిక్షణ కేంద్రాన్ని వర్చువల్ విధానం ద్వారా ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్సు తీసుకొనే అభ్యర్థులకు సరైన శిక్షణ అందించే ఉద్దేశ్యంతో, %ూ=% పరీక్షకు హాజరయ్యే వారు తప్పని సరిగా సురక్షిత డ్రైవింగ్ శిక్షణ కేంద్రం ద్వార శిక్షణ పొంది, కేంద్రం వారు జారి చేసిన సర్టిఫికేట్ ఉంటేనే ఎల్ ఎల్ ఆర్ పరీక్షకు హాజరయ్యే విధంగా ఏర్పాటు చేసినట్టు తెలియజేసారు. రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి ఎంటి కృష్ణబాబు గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో 30,000 పైగా రహదారి ప్రమాదాలలో 8000 మంది పైగా మరనిస్తునట్లు, 25000 పైగా గాయపడినట్లు తెలియజేశారు. రహదారి భద్రత పై అవగాహన పెంచడం ద్వారా, ప్రమాదాలు తగ్గించాలని ఈ కేంద్రం ప్రారంబిచాము అని తెలియజేశారు. రవాణా శాఖ కమీషనర్ పి.ఎస్.ఆర్ ఆంజనేయులు మాట్లాడుతూ రహదారి భద్రత పై ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు హెూండా మోటార్ సైకిల్ మరియు రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఇప్పటికే విజయవాడలో ఒక సురక్షిత డ్రైవింగ్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు రెండవది విశాఖపట్నం లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రవాణా శాఖ అదనపు కమీషనర్ శ్రీ ప్రసాదరావు ఈ శిక్షణ కేంద్రంను సద్వినియోగం చేసుకొని ప్రమాదాలు తగ్గించాలని తెలియజేశారు. ప్రభు నాగ రాజు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, హెూండా మోటార్ సైకిల్ మాట్లాడుతూ ప్రజలు వాహనాన్ని నడపటంలో బాధ్యత గల పౌరులుగా తీర్చి దిద్దటంలో ఈ కేంద్రం బాగా ఉపయోగ పడుతుంది అని తెలియజేశారు.

# గాజువాక పెట్రోలు బంకులపై విజిలెన్స్ దాడులు



గాజువాక : నియోజకవర్గంలోని పెట్రోల్ బంకులపై విజిలెన్సు అధికారులు మంగళవారం సోదాలు నిర్వహించారు. కొత్త గాజువాక రైతు బజార్ దగ్గర లో ఉన్న చెలమయ్యా పెట్రోల్ బంకులో విజిలెన్స్ అధికారులు మూడు గంటలకు పైగా తనిఖీలు నిర్వహించారు. అయితే అదే సమయంలో బంకులోనికి టాంకర్ రావడం, ఆ టాంకర్ లో కి బల్క గా డీజిల్ నింపడం జరిగింది. అయితే ఎలాంటి అనుమతులు లేకుండా బల్క గా డీజిల్ తీసుకెళ్లడం నేరమని , ఎన్ఫోర్స్ మెంట్ అదికారులు సివిల్ సప్లై అదికారులు కేసు నమోదు చెసారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారులు మాట్లాడుతూ పెట్రోల్ బంకులలో భారీగా అవకతవకలు జరుగుతున్నాయని ఫిర్యాదులు వచ్చిన నేపద్యంలో ఈ సోదాలు నిర్వహించామని తెలిపారు. అవకతవకలు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని పెట్రోల్ బంక్ లలో మరిన్ని సోదాలు నిర్వహించే అవకాశం ఉందని తెలిపారు. విజిలెన్సు డిఎస్పీ అన్నెపు నరసింహమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ సోదాలలో విజిలెన్స్ అధికారులు, సిబ్బంది తో పాటు, సివిల్ సప్లైఅధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ మోటారుకు స్మార్ట్ మీటర్లు రైతు మెడకు ఉరితాడే

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి




విశాఖపట్నం : 2000 కోట్ల రూపాయలు అదనపు ఖర్చు పెట్టి రాష్ట్రంలో ఉన్న 18.26 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఏప్రిల్ 01 వ తేదీ లోగా స్మార్ట్ మీటర్లు బిగించడమంటే రైతు మెడకు ఉరితాడు వెయ్యడమేనని, సీపీఐ ఇటువంటి రైతు వ్యతిరేక విధానాలు తీవ్రంగా ప్రతిగటిస్తుందని, ఈ ప్రాజెక్టును ప్రారంభించే శ్రీకాకుళం నుండే మరో విద్యుత్ ఉద్యమ పోరాటానికి శ్రీకారం చుడతామని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మూర్తి వెల్లడించారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ రంగ సంస్థలు ప్రైవేటీకరించడం కుట్ర లో మొదటి భాగంగా కేంద్ర ప్రభుత్వం విద్యుత్ చట్టానికి సవరణ తీసుకురావడం రాష్ట్రాలలో ఉచిత విద్యుత్ పథకానికి తెర దించింది. జీఎస్టీ తో ప్రారంభించి రాష్ట్రాల అధికారాలు ఒక్కొటిగా కేంద్రం హరించివేస్తుంది. రాజ్యాంగం పకారం రాష్ట్రాలకి ఉన్న హక్కులను కేంద్రం హరిస్తున్నా రాష్ట్రంలోని అధికార వైసిపి ప్రభుత్వం గాని ప్రధాన ప్రతిపక్షం టిడిపి గాని కేంద్ర ప్రభుత్వాన్ని ఒక్క మాట అనకుండా ఇరు పక్షాలు ఒకరినొకరు విమర్శించుకుంటూ రాష్ట్ర హక్కులని ప్రయోజనాల్ని కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వానికి తాకట్టు పెడుతున్నారు. 2000 వ సంవత్సరంలో విద్యుత్ సంస్కర్తల పేరుతో చంద్రబాబు నాయుడు ఉమ్మడి రాష్ట్ర ప్రజలపై మోపిన భారాలకి వ్యతిరేకంగా జె.వి.సత్యనారాయణ మూర్తి తెలిపారు. విద్యుత్ పోరాటాన్ని వామపక్షాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించి, భషీర్ ఖాగ్ లో ముగ్గురి ప్రాణత్యాగంతో ప్రజలపై చంద్రబాబు నాయిడు మోపే భారాలని నిలవరించాయి. ఇప్పుడు జగన్ ప్రభుత్వం కేంద్రంతో పోరాడకుండా వ్యవసాయ విద్యుత్ కనక్షన్లకు మీటర్లు పెట్టి నగదు బదిలీ ద్వారా రైతుల మీద భారం లేకుండా చేస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పు భవిషత్తులో వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ లేకుండా చేసే కుట్రకి పూనుకుంటుంది. అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం ఇన్ని మెలికలు పెట్టడాన్ని సీపీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని, అన్నదాతలు ఆత్మహత్యల్లో దేశంలో 03 వ స్థానంలో, కౌలు రైతులు ఆత్మహత్యల్లో 02 వ స్తానం లోను ఆంధ్రప్రదేశ్ ఉన్నదని రైతులు ఉచిత విద్యుత్ కు మంగళం పాడేందుకే రైతులకు ఉచితంగా ఇచ్చే విద్యుత్ కోసం స్మార్ట్ మీటర్లు బిగింపు ప్రక్రియ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని సత్యనారాయణ మూర్తి అన్నారు వైసిపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గ స్థాయిలో వామపక్షాలు, రైతు సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా చైతన్యం కల్పించి రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతాం. శ్రీకాకుళంలో ప్రయోగాత్మకంగా మీటర్ల బిగింపు కార్యక్రమాన్ని చేపట్టాలనుకున్న జిల్లానుండే ఉద్యమాన్ని ప్రారంభిస్తాం.

**సింహాచలం దేవస్థానం భూములు కొట్టేయ్యడానికే వంశపారంపర్య ట్రస్ట్ సంచయిత నియామకం**

కొన్ని నెలలుగా ఎటువంటి ఉత్తర్వులు లేకుండా రోజుకు 3 వేల రూపాయలు అద్దె గల సింహాచలం దేవస్థానం కాటేజీలో ఉచితంగా అనధికారికంగా ఉంటూ దేవస్థానం భూములు, ఆదాయ వనరులు వివరాలు గోప్యంగా తనిఖీ చేస్తున్న కార్తీక్ సుందర రాజన్ ఎవరు అని, ఎవరి ప్రోద్బలంతో అంతా జరుగుతున్నదని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి ప్రశ్నించారు స్వయంగా కార్యనిర్వాహక అధికారి భ్రమరాంబ ఆగస్టు 30 వ తేదీన సింహాచలం దేవస్థానం పాలకమండలి అధ్యక్షురాలైన సంచయితకు తొమ్మిది అంశాలతో రాసిన లేఖలో పేర్కొన్నారని, దేవాదయశాఖకి రెవెన్యూ శాఖకు మధ్య వివాదంలో చిక్కుకున్న సింహాచలం దేవస్థానం భూముల సమస్య పరిష్కారానికి కృషి చెయ్యకుండా దేవస్థానం తాలూక విలువైన భూములు కాజేయడానికి పన్నిన పన్నాగంగా టీ న్నదని, దీనిపై ప్రజలకు స్పష్టతను ఇవ్వాల్సిన బాధ్యత చైర్ పర్సన్ అయిన సంచయితకు ఉందని, ఈ వ్యవహారం చూస్తుంటే దీనిపై దేవాదయ శాఖ కూడా దేవస్థానంలో జరుగుతున్న పరిణామాలపై తగిన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

విలేకరుల సమావేశంలో నగర కార్యదర్శి ఎం. పైడిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఎ.విమల పాల్గొన్నారు.

# జిఓ 22 తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి

- సీపీఎం ఆధ్వర్యంలో రైతులు ఆందోళన



దేవరాపల్లి : రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నగదు బదిలీ పథకం మోసపూరిత మైనదని తక్షణమే జి ఓ నెంబర్ 22 ను రద్దు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. దేవరాపల్లిలో సిపిఎం పార్టీ అద్వర్యంలో మంగళ వారం రైతులు, వ్యవసాయ మోటారు విని యోగదారులు ఆందోళన చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న మాట్లాడారు ఇకనుండి రైతులకు వ్వవసాయ పంపుసెట్లుకు స్మార్ట్ మీటర్లు బిగించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం జివోనెంబరు 22 ను విడుదల చేయడం జరిగిందని, భవిష్యత్తులో రైతులకు ఉచిత విద్యుత్ కు ప్రభుత్వం మంగళం పాడుతుందని ఆరోపించారు. పంపుసెట్లుకు మీటర్లు బిగించి అ రీడింగ్ ప్రకారం రైతులే నేరుగా వ్వవసాయ మోటార్లు డిస్కంలకు చెల్లించాలన్న నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం సరికాదన్నారు. విద్యుత్తు నగదు బదిలీ పథకం ద్వారా రైతులపై పెనుబారం పడనుందని ఇప్పటికే సంక్షోభంలో ఉన్న రైతాంగానికి విద్యుత్ బిల్లులు చెల్లించే బారం పడనుందని ఆయన తెలిపారు. ఉచిత విద్యుత్ గతంలో రైతులు పోరాటాలు పలితంగా సాధించుకున్నదని ఆయన అన్నారు. దిన్ని కేంధ్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు విధాన మసాయిదా చట్టంను రూపొందించి మే నేలలో కేంద్రం, రాష్ట్రలకు పంపించడం జరిగిందని, అందులో వ్వవ సాయానికి ఉచిత విద్యుత్ రద్దు చేయాలని పేర్కొందని ఆయన తెలిపారు. ఈ విధానాన్ని సీపీఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. పాత విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేసారు. ఇప్పటి వరకు ఉచిత విద్యుత్తును కొనసాగించిన రాజశేఖరరెడ్డి అశాయానికి తనయుడు ముఖ్యమంత్రి అయ్యి రైతులును గొయ్యిలోకి దింపుతున్నారని ఆయన తెలిపారు.

మరోపక్క రైతులుకు ఒక్క రూపాయి కూడా కట్టకుండా ప్రభుత్వమే బరిస్తుందని చెప్పడం మోసపూరితమైన ప్రకటనలని అన్నారు.ఈ కార్యక్రమంలో జె. సన్నిబాబు, కె. దేముడు, కె. కన్నంనాయుడు, వి. దేముడు తదితరులు పాల్గొన్నారు.

# 24వ రోజు ఆందోళన కొనసాగించిన జీజీహెచ్ శానిటేషన్ వర్కర్స్

**- జీజీహెచ్ శానిటేషన్ వర్కర్స్ సమస్యలు పరిష్కారించాలి - కలెక్టర్, సూపరింటెండెంట్‌లకు ఎమ్మెల్సీ ఐ.వి.లేఖ**





కాకినాడ : కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి శానిటేషన్ వర్కర్స్ ఆందోళన 24వ రోజు కూడా ఆందోళన కొనసాగించారు. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో పారిశుద్ధ్య సేవలు నిర్వహిస్తున్న 220మంది కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు (ఐ.వి.) జిల్లా కలెక్టర్ మురళీధర్ రెడ్డి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.ఎం.రాఘవేంద్రరావులకు లేఖలు రాశారు.కరోనా నేపథ్యంలో కూడా సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల డిమాండ్‌లు పరిష్కరించి న్యాయం చేయాలని ఎమ్మెల్సీ ఐ.వి.కోరారు.ఈ సందర్భంగా జరిగిన ఆందోళన లో యూనియన్ నాయకుడు వివిఎన్ కుమార్ మాట్లాడుతూ 23 రోజులు పైగా పనులు చేస్తూ ఆందోళన చేస్తున్నా తమ సమస్యలు పరిష్కారం కాకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నామన్నారు.ప్రజల ప్రాణాలు కాపాడడానికి తమ ప్రాణాలు పణంగా పెట్టి సేవలు అందిస్తున్నామన్నారు. కార్మికులు చాలా మంది కరోనా బారిన పడ్డారని, పనిభారం విపరీతంగా పెరిగిందన్నారు. సూపరింటెండెంట్ 4 రోజుల్లో కాంట్రాక్టర్‌తో మాట్లాడిస్తామన్నారు.యూనియన్ నాయకులు 10 రోజులైనా వేచి ఉంటామని, అయితే సరైన స్పందన లేకపోతే సమ్మె చేయక తప్పదని పేర్కొన్నారు.కావున అధికారులు, నాయకులు ఈ లోపు గానే తమ సమస్యలు పరిష్కారించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు తో పాటు యూనియన్ నాయకులు ఆర్. రమేష్, జె. శేషు,కృష్ణ వేణి,తలుపులమ్మ, కుమారి, దుర్గ, భాగ్యవతి, దుర్గా ప్రసాద్, వాసు, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రిలే నిరాహారదీక్ష విరమణ




విశాఖసిటీ : విశాఖను పరిపాలన రాజధానిగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించగా దినీనీ గవర్నర్ కూడా ఆమోదం తెలపాగా ఈ ప్రతిపాదనను అడ్డుకుంటున్న చంద్రబాబు కు వ్యతిరేకంగా జీవీఎంసీ దగ్గర గాంధీ విగ్రహం వద్ద విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు ఆదేశాలు మేరకు నియోజకవర్గ%శీ% నుండి యువ నాయకులు సత్య స్వరూప్, శరత్ చంద్ర, షేక్ బాబ్జి చేపట్టిన 48గంటల నిరవధిక నిరాహారదీక్ష మంగళవారం విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ పాల్గొని వారికీ నిమ్మరసం అందజేసి దీక్ష విరమింప జేశారు. ఈ కార్యక్రమంకు మద్దత్తు గా ఉత్తర నియోజకవర్గ నుండి వార్డు మాజీ కార్పొరేటర్, అభ్యర్థులు, వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు ,యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం కన్నా విధి నిర్వహణే మిన్నగా భావించిన ఇంజనీర్ వేపా కృష్ణమూర్తి వర్ధంతి (సెప్టెంబర్ 9)



వేపా కృష్ణమూర్తి తెలుగువాడైన సుప్రసిద్ధ ఇంజనీరు. నైజాం, ఆంధ్ర ప్రాంతాలలో ఇంజనీరుగా పనిచేశాడు. ప్రాణం కన్నా విధి నిర్వహణే మిన్నగా భావించి, ఆ విధి నిర్వహణలోనే ప్రాణాలు వదిలిన త్యాగమూర్తి.

ఒకప్పటి విశాఖ (నేటి శ్రీకాకుళం) జిల్లాలోని పార్వతీపురం లో, వెలనాటి బ్రాహ్మణ కుటుంబంలో సెప్టెంబర్ 13, 1910 న జన్మించాడు. తండ్రి వేపా అచ్యుతం. చిన్నప్పటి నుంచి ఇతనికి గణితమంటే చాలా ఇష్టం. అందులో ఎప్పుడూ నూటికి నూరు మార్కులు వచ్చేవి. సంగీతం, చిత్రలేఖనం కూడా ఆయనకు ఇష్టం.

పార్వతీపురంలో ప్రాథమిక విద్య, మచిలీపట్నం లో ఉన్నత పాఠశాల విద్య, మద్రాస్ విశ్వవిద్యాలయం నుండి బి.ఇ. (మెకానికల్) పూర్తి చేశాడు. యూనివర్సిటీ ప్రథముడిగా ఉత్తీర్ణుడై బంగారు పతకాన్ని సాధించాడు. విద్యార్థి దశలోనే పెలెటన్ చక్రం తయారుచేసి తాను చదువుతున్న కళాశాలకు అందించాడు. ఐ.ఎస్.యు. పరీక్షలో సర్వ ప్రథముడిగా విజయం సాధించాడు.1931 లో భారతీయ తంతి తపాలా శాఖవారి యాజమాన్యాల నిర్వహించిన సుపిరియర్ టెలిగ్రాఫ్, వైర్లెస్ ఇంజనీరింగ్ సర్వీస్ పరీక్షకు హాజరయ్యి, భారతదేశం మొత్తం మీద రెండవ స్థానాన్ని పొందాడు.

1932 లో రైల్వే లో ఉద్యోగంలో చేరాడు. విద్యుచ్ఛక్తి సరఫరా విభాగంలో అనేక నూతన పథకాలకు రూపకల్పన చేసి ప్రొఫెసర్ వెల్ఫొచే అభినందనలు అందుకున్నాడు. ఆ తర్వాత పి.డబ్ల్యూ.డి.లో చేరాడు. అనతికాలంలోనే తన ప్రతిభా పాటవాలతో అంచెలంచెలుగా ఎదిగాడు.1946 లో తన 38వ యేట అప్పటి హైదరాబాద్ రాష్ట్రం లో ప్రధానమైన ముఖ్య ఇంజనీరుగా నియమించబడ్డాడు. 1952 లో సూపరింటెండ్ ఇంజనీరుగా నియమించబడి విజయవాడ కు బదిలీపై వచ్చాడు. అదే %ఝ% విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం విషాదం.

1952 లో కృష్ణనదికి వరదలు వచ్చాయి. విజయవాడ వద్ద ఆనకట్ట గోడకు నీరు ఎగబ్రాకి 130 అడుగుల వెడల్పు, 30 అడుగుల లోతుగల గండిపడింది. ఆ గండి వలన నీరు వృధా అయి ప్రాజెక్టు ఆయుకట్టు కింద సాగు చేసే రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని భావించాడు. ప్రాణానికన్నా దేశ శ్రేయస్సే ముఖ్యమని భావించి, ఎలాగైనా ఆ గండిని పూడ్పించాలన్న ఉద్దేశంతో, సాయంత్రం వేళ, ప్రమాదకర ప్రయత్నమని తెలిసినప్పటికీ, పట్టువదలక లాంచీలో ప్రయాణమయ్యి నిపుణులైన పనివారికి సలహాలిచ్చి, తిరుగుప్రయాణమయ్యాడు. ఆ చీకటిలో లాంచీ సుడిగండానికి చిక్కి, ఆయన అశువులు బాసాడు. తెలుగువాడైన ఓ గొప్ప ఇంజనీరును తెలుగునేల సెప్టెంబర్ 9, 1952 న కోల్పోయింది.

## హోమ్ లేన్ రాబోయే 12 నెలలలో 25 టాప్ మార్కెట్లలో ఆపరేషనల్ అభివృద్ధి ప్లాన్ తో నూతన బ్రాండ్ ఐడెంటిటీ కు తెరతీసింది

**- రాబోయే ఒక సంవత్సరంలో రూ.100 కోట్ల మార్కెటింగ్ ఖర్చులకు ప్లాన్ చేస్తున్నది**

**-ఏప్రిల్ 2021 నాటికి ఆపరేషనల్ బ్రేక్ వీన్ టార్గెట్ పెట్టుకున్నది.**

విశాఖపట్నం : ఇండియాలో ప్రముఖ టెక్నాలజీ ఆధారిత హోమ్ ఇంటీరియర్ సర్వీస్ అందజేసే హోమ్ లేన్ డాట్ కామ్ (HomeLane.com), తమ కంపెనీ వ్యాపార అభివృద్ధిని తర్వాత దశకు తీసుకు వెళ్లే సమగ్ర స్ట్రాటజీలో భాగంగా తమ నూతన బ్రాండ్ ఐడెంటిటీ కు తెరతీసింది. ఈ నూతన బ్రాండ్ ఐడెంటిటీ ద్వారా, తమ గృహ కొనుగోలు కస్టమర్లతో సంబంధం మరింత దృఢంగా ఏర్పర్చుకునే లక్ష్యం ద్వారా హోమ్ లేన్ ఒక చురుకైన బ్రాండ్ రూపం అందుకుంది. కంపెనీ రీసెర్చ్ ద్వారా, ఇంటర్నేషనల్ వీడియో కంటెంట్ ప్రభావం, ఇంటర్నెట్, ఫ్రీక్వెంట్ ట్రావెలింగ్ ఫలితంగా, సమాచారానికి విస్తృతమైన యాక్సెస్ లభించుట చేత వినియోగదారు ప్రాధాన్యతలు కొత్త రూపం సంతరించుకున్నాయి. దీని పరిణామంగా ఇండియన్ కంజ్యూమర్స్ దృష్టి గృహ సౌందర్యంపై పడింది. టెక్నాలజీ ఆధారిత హోమ్ ఇంటీరియర్ సర్వీస్ ప్రొవైడర్ గా హోమ్ లేన్ తమ వెబ్ సైట్ పోర్టల్ ద్వారా అన్ని కస్టమర్ ఇంక్వైరీలను స్వీకరిస్తుంది.

ఈ సందర్భంగా శ్రీకాంత్ అయ్యర్, ఫౌండర్ & సీఈవో హోమ్ లేన్ మాట్లాడుతూ రాబోయే రెండు సంవత్సరాలలో టాప్ 25 మార్కెట్లలో మా ఉనికి ఉండేలా మేము మా అభివృద్ధిని సాధించబోతున్నాం, కాబట్టి మా రీబ్రాండింగ్ ప్రయత్నాల లక్ష్యం హోమ్ కొనుగోలు కస్టమర్స్ కి సంబంధించినదిగా ఉండాలి అన్నది మా ఉద్దేశం. ఇండియాలో ఒక ఇల్లు కొనుగోలు అన్నది ఒక మైల్ స్టోన్‌బీ సొంత ఇల్లు కొనుగోలుతో వచ్చే సెక్యూరిటీ మరియు సోషల్ ఇంటిగ్రేషన్ భావన కంటె మరో గొప్ప కారణం మరేదీ ఉండదు. ఇండియన్ కంజ్యూమర్ (ఆమె/ అతని) మిగతా జీవితం ప్లాన్స్ కంటె ముందుగా, తాను ఒక సొంత ఇంటికి యజమాని కావాలన్నది ముఖ్యమైన మరియు మౌలిక ఆధారం.

# పూర్తి విచారణ జరిపించాలని సీఎం జగన్ ఆదేశాలు జారీ

## -రథోత్సవం నాటికి నూతన రథం ఏర్పాటు

## - ఉద్దేశపూర్వకంగా ఈ ఘటనకు పాల్పడితే కఠిన చర్యలు



అంతర్వేది : తూర్పు గోదావరి జిల్లా అంతర్వేదిలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి రథం దగ్ధమైన ప్రాంతాన్ని మంత్రులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, విశ్వరూప్, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణలు పరిశీలించారు.

అనంతరం దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ. ఈ సంఘటన జరిగిన వెంటనే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించి డీజీపీతో మాట్లాడి దీనిపై పూర్తి విచారణ జరిపించండి, రథం కాలిపోవడానికి ఎవరైతే కారకులో వారిపై కఠినంగా చర్యలు తీసుకోమని ఆదేశించారు. రథం కాలిపోవడం దురదృష్టకర సంఘటనని, అలాగే నూతన రథాన్ని తయారు చేసి ఫిబ్రవరిలో ఏదైతే రథోత్సవం ఉంటుందో ఆనాటికి రథాన్ని కూడా ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

- ఇప్పుడు కూడా విశ్వహిందూపరిషత్ జనరల్ సెక్రటరీ రవికుమార్, మేమందరం కుర్చొని మాట్లాడడం జరిగింది. వారికున్న అనుమానాలను మాకు తెలియపరచమని చెప్పడం జరిగింది. జిల్లా ఎస్పీ, డీఐజీ, ఫోరెన్సిక్ డైరెక్టర్ ఆధ్వర్యంలో లోతైన దర్యాప్తు చేస్తున్నాం. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఈ ఘటనకు పాల్పడినట్లైతే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కొంతమంది సోషల్ మీడియాలో పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారు, అవన్నీ అవాస్తవాలు. పూర్తి రిపోర్ట్ రావలసివుంది. ముఖ్యమంత్రి గారు ముగ్గురు మంత్రుల్ని ఘటనా ప్రదేశానికి వెళ్లి పరిశీలించి ఒక రిపోర్ట్ ఇవ్వమని ఆదేశించారు. తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రిగారికి ఇక్కడ పరిస్థితుల్ని తెలియజేస్తాము. అదేవిధంగా ఇటువంటి ఘటనలు మళ్లీ ఎక్కడా పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకుంటాము. దేవాలయాల్లో రథాలు బహిరంగ ప్రదేశాలలోనే ఉంటాయి, ఇటువంటి తప్పిదాలు, దుర్మార్గాలు జరుగుతాయనే ఆలోచన లేదు, కాబట్టి ఇక కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం. ఈ ఘటన జరిగిన వెంటనే ఆలయ ఈవోను బదిలీ చేశాం, ఇద్దరు అధికారులను సస్పెండ్ చేయడం జరిగింది. అలాగే నివేదిక వచ్చిన తరువాత ఎవరైనా అధికారులు అలసత్వం వహిస్తే వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

- గత ప్రభుత్వ హయాంలో హిందువులపై ప్రభుత్వమే దాడి చేసేది. కానీ ఈరోజు మా ప్రభుత్వం మీద కుట్ర జరుగుతోంది, ఆ కుట్రను పూర్తిగా ఛేదిస్తాం.

- ఏదైతే హైదరాబాద్ లో కుర్చొని జూమ్ లో మాట్లాడే నాయకులు ఉన్నారో.. వారికే కాల్చడాలు.. ఇవన్నీ అలవాటు. తుని ఘటనలో రైలు కాల్చడం గానీ, రాజధాని ప్రాంతాల్లో భూములు ఇవ్వలేదని అరటితోటలు కాల్చడంగానీ.. ఇవన్నీ ఎవరి హయాంలో జరిగాయో..వీటిపై ప్రజల్లో చాలా అనుమానాలు ఉన్నాయి. ఆధారాలు దొరికిన వెంటనే కఠినమైన చర్యలు తీసుకుంటాం. ఇటువంటివి ఘటనలు పునరావృతం కాకుండా.. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అధికారులందరికీ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. డిపార్ట్ మెంట్ తరుపున అన్ని చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో

మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ

- ఇది అత్యంత దురదృష్టకరమైన సంఘటన.. ఈ విషయంలో ప్రభుత్వం ఎవర్నీ ఉపేక్షించే ప్రసక్తే లేదు. దీని వెనుక ఎవరున్నా వదిలిపెట్టం. విచారణ జరుగుతున్నపుడు కొన్ని విషయాలు మాట్లాడటం మంచిది కాదు. తప్పనిసరిగా హైలెవల్ ఎంక్వాయిరీ జరుగుతోంది, డాగ్ స్క్వాడ్స్ వచ్చాయి.. క్లూస్ దొరికిన వెంటనే విచారణ జరిపి దోషులు ఎంతటివారైన సరే కఠినంగా శిక్షించి వారందరినీ కారాగారానికి పంపించడం జరుగుతుందన్నారు.

మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ

- ఘటన జరిగిన మరుక్షణమే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ , ఎస్పీ, డీఐజీ తదితర అధికారులతోపాటు బాధ్యత కలిగిన మంత్రులుగా మేమంతా కూడా ఘటనా స్థలానికి వచ్చిపరిశీలన చేశాం. ఒకవైపు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతుంటే... ప్రతిపక్షాలు పనిగట్టుకుని విచారణను తప్పుదారి పట్టించేలా మాట్లాడుతున్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే.. ప్రభుత్వం పైనా ఒకరకమైన కుట్ర జరుగుతోందనిపిస్తోంది. ఎందుకుంటే ఇక్కడ ప్రతిపక్షాలు మాట్లాడుతున్న మాటలు, వక్రీకరణలు.. ప్రచార మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న తీరు.. ఇవన్నీ ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయి.

- ఇది చాలా దురదృష్టకరం.. ఎందుకుంటే ఈ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంది. హైందవ ధర్మ రక్షణ కోసం, హిందువుల మనోభాలను కాపాడటం, దేవాలయాల రక్షణ ఈ ప్రభుత్వం యొక్క లక్ష్యం. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ తప్పిదానికి ఆస్కారం లేదు. ఆస్కారం లేని చోట తప్పులు జరిగాయని ఆరోపణలు చేసి ప్రజల్ని మభ్యపెట్టి, రెచ్చగొట్టి, ప్రజల మనోభావాలపైన వారు రగుల్చుతున్న ఈ చిచ్చుని త్వరలోనే ఛేదిస్తాం. ఈ కుట్రకు కారణం ఏమిటో, దీని వెనుక ఏ శక్తులు ఉన్నాయో కచ్చితంగా అధికారులు ఛేదిస్తారు.

- ధర్మరక్షణ కోసం ఆనాడు లక్ష్మీనరసింహుడు ఏ విధంగా శంకరాచార్యులకు అండగా నిలిచాడో.. ఇవాళ ఈ ప్రభుత్వానికి లక్ష్మీనరసింహుడే అండగా ఉండి ఈ కుట్రను ఛేదిస్తాడనే విశ్వాసం నాకు ఉంది. ఎందుచేతంటే 2004 నుంచి ఈనాడు వరకు స్వామివారి యొక్క అనేక లీలలను, మహిమలను చూశాము.

- ప్రభుత్వం మీద జరుగుతున్న విషప్రచారం, కుట్ర కోణం ఏదైతే ఉందో దానిని ఛేదిస్తాం. అంతర్వేది లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయ రక్షణ మా అందరి యొక్క లక్ష్యం. అలాగే విశ్వహిందూపరిషత్, భక్తులు కొంతమంది వ్యక్తపరిచిన అనుమానాలను కూడా ముఖ్యమంత్రిగారికి నివేదిస్తాం.

- భక్తులందరికీ ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాం.. సోషల్ మీడియాలోగానీ, ఓ వర్గం మీడియాలో గానీ వచ్చే దుష్ప్రచారాలను నమ్మొద్దు.. మాట్లాడింది ఒకటి ఐతే ప్రచారం ఇంకొకటి చేస్తున్నారు, అభూత కల్పనలను ప్రజల్లోకి తీసుకెళ్లి రెచ్చగొట్టే ప్రయత్నాలను సమన్వయంతో ఆలోచించండి. భక్తుల మనోభావాల రక్షణ ఈ ప్రభుత్వం యొక్క బాధ్యత.

# నాగేశ్వరరావుకు జాతీయ స్థాయి అవార్డు

కాకినాడ : తూర్పుగోదావరి జిల్లా యు.కొత్తపల్లి మండలం మూలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు జి.నాగేశ్వరరావుకు వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరులోని మనం ఫౌండేషన్ వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డు-2020 పురస్కారాన్ని అందజేశారు.ఈసందర్భంగా మనం ఫౌండేషన్ ఛైర్మన్ కె.చక్రవర్తి మాట్లాడుతూ ఆదర్శ ఉపాధ్యాయునిగా, ఉన్నతమైన వ్యక్తిగా,సామాజిక వ్యక్తిగా దేశానికి ఉత్తమ పౌరులను అందిస్తున్న జి.నాగేశ్వరరావుకు మనం ఫౌండేషన్ తరపున ఈ పురస్కారాన్ని అందజేయడం జరిగిందన్నారు.పాఠశాల విద్యలో సుమారు 22 సం॥ల అనుభవమున్న జి.నాగేశ్వరరావు ఉపాధ్యాయునిగా గురజనాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 5 సం॥లు,శలపాక ఎంపీయుపీ పాఠశాలలో 7సం॥లు, గొర్రిపూడి ఎంపీపీఎస్ పాఠశాలలో 2సం॥లు, మూలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8సం॥లు, తాటిపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా 10సం॥ల పాటు బోధించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డు-



2020 పురస్కారాన్ని అందుకున్న జి.నాగేశ్వరరావును పలువురు అభినందించారు.గతంలో పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు దుశ్శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు.

# వైద్య చికిత్సలో ఫిజియోథెరపీ కీలకం



కాకినాడ : ఆరోగ్య జీవనాన్ని కొనసాగించేందుకు నిర్దేశించిన ఒక వైద్య ప్రక్రియ ఫిజియో థెరపీ అని ప్రముఖ ఫిజియో థెరపీ వైద్యులు వెంకట రమణ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఫిజియోథెరపీ వైద్య దినోత్సవం పురస్కరించుకొని జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఛాతి గుండె కండరాల నొప్పులు, పక్షవాతం, అంగవైకల్యంతో బాటు క్యాన్సర్ వలన వచ్చే నొప్పులకు చక్కని ఉపశమనం ఫిజియోథెరపీ వలన లభిస్తుందన్నారు. పెద్ద ఖర్చు లేకుండా, శరీరాన్ని పాడుచేయకుండా చేసే వైద్యమే ఫిజియోథెరపీ అని వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ ,పి.వి.రాఘవరావు, సుబ్రహ్మణ్యం,బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.



*జీవీఎంసీ 24వ వార్డు లో వైయస్సార్ సంపూర్ణ పోషణ పథకం ప్రారంభం జరిగింది. వైఎస్ఆర్‌సిపి జిల్లా కార్యదర్శి గుడ్ల భాస్కర్ రెడ్డి అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు, బాలింతలకు సంపూర్ణ పోషణ సరకులు అందజేశారు.*

# అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులకు పట్టాలు పంపిణీ

## రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి



విశాఖపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం నాడు తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోవిడ్ నివారణ చర్యలు, గ్రామ, వార్డు సచివాలయాల పని తీరు, ఉపాధి హామీ పనులు, గిరిజన ప్రాంతాలలో అటవీ హక్కుల చట్టం అమలు, ఇతర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఉపాధి హామీ బిల్లుల చెల్లింపులు ఈ నెల 15వ తేది తరువాత చేయాలని ఆదేశించారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులకు పట్టాలను అక్టోబరు 2 వ తేదిన పంపిణీ చేయాలని తెలిపారు. విశాఖపట్నం జిల్లా నుంచి కలెక్టరు వి.వినయ్ చంద్ మాట్లాడుతూ విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో రహదారి సౌకర్యం లేని గ్రామాలకు, ఉపాధి హామీ పథకం క్రింద రోడ్లు వేయడానికి అనుమతించాలని ముఖ్యమంత్రిని కోరారు. తద్వారా మెటీరియల్ కాంపోనెంట్ నిధులను సత్వరమే వినియోగించుకోవడానికి వీలవుతుందని కలెక్టరు వివరించారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇందుకు అనుమతిస్తూ,

అక్టోబరు 1 వ తేదీ తరువాత విశాఖ ఏజెన్సీలో రహదారి సౌకర్యం లేని గ్రామాలకు, ఉపాధి హామీ పథకం క్రింద రోడ్లు వేయాలని తెలిపారు. సెప్టెంబరు నెలలో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వై.ఎస్. ఆర్. హెల్త్ క్లినిక్ లు, అంగన్వాడీ కేంద్రాల భవన నిర్మాణాలు, పాఠశాల కాంపౌండ్ ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్లు ఎం.వేణుగోపాల రెడ్డి, ఆర్. గోవిందరావు, జి.వి.యం.సి. కమీషనర్ జి.సృజన, రూరల్ ఎస్. పి కృష్ణారావు, డి.యం .హెచ్.ఒ. విజయలక్ష్మి, పంచాయితీ రాజ్ ఎస్. ఇ. సుధాకర్ రెడ్డి, డి.ఇ.ఒ. లింగేశ్వర రెడ్డి, ఎస్.ఎస్.ఎ. ప్రాజెక్ట్ సంచాలకులు మల్లిఖార్జునరెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# రైతు భరోసా కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి





భీమునిపట్నం : రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజనాభివృద్ధి శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మంగళవారం భీమిలీ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా భీమిలీ మండలం, టి.నగరపాలెం లో రైతు భరోసా కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

అలాగే తాటితూరు గ్రామంలో అంగన్వాడి కేంద్రం ను ప్రారంభోత్సవం చేసి అనంతరం వైయస్సార్ సంపూర్ణ పోషణ అందజేశారు అలాగే తాల్ల వలస లో రైతు భరోసా కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్య క్రమం లో అధికారులు వై సి పి నాయకులు పాల్గొన్నారు.

# సెట్ పరీక్షలకు సర్వం సిద్ధం : మంత్రి సురేష్

## - ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్



గుంటూరు : సెట్ పరీక్షలకు సర్వం సిద్ధం చేశామని ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చెప్పారు. మంగళవారం నాడు మంగళగిరిలో మీడియాతో మాట్లాడిన మంత్రి.. ఈ నెల 10 నుంచి వివిధ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. మొత్తం 7 కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నామని.. ఎంసెట్‌లో సుమారు 2,72,720 మంది నమోదు చేసుకున్నారని మంత్రి తెలిపారు. పరీక్షల నిర్వహణకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఏపీ ఎంసెట్ పరీక్షను 118 పరీక్షా కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఆందోళన వద్దు..

'కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల ప్రకారం పరీక్షలు నిర్వహిస్తాం. ఎగ్జామ్ ముందు, తర్వాత కూడా హాల్‌ను శానిటైజ్ చేస్తాం. ప్రతి సెంటర్‌లో ఇసోలేషన్ రూమ్‌లు అందుబాటులో ఉంచాం. విద్యార్థులు, తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. టీసీఎస్, ఏపీ ఆన్‌లైన్ సంయుక్తంగా ఆన్‌లైన్ ఎగ్జామ్స్ నిర్వహిస్తాం. విద్యార్థులకు హెల్ప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నాం. హాల్ టికెట్‌తో పాటు పరీక్ష సెంటర్ రోడ్డు మ్యాప్ కూడా అందిస్తున్నాం' అని మంత్రి ఆదిమూలపు సురేష్ మీడియా ముఖంగా వెల్లడించారు.

# రాష్ట్రంలో పలుచోట్ల ఏసీబీ సోదాలు

విశాఖపట్నం / శ్రీకాకుళం: రాష్ట్రంలోని పలు జిల్లాలలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలలో ఏసీబీ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా పరిషత్ కార్యాలయంలోని పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఈఈ కార్యాలయంలో పలు రికార్డులు పరిశీలిస్తున్నారు. ఇటీవల బిల్లు చెల్లింపులు చేసిన నాడు-నేడు, గ్రామసచివాలయ పనులకు సంబంధించిన ఎం.బుక్ లు, బిల్లు చెల్లింపులను, వాస్తవ పనులతో సరిపోల్చుతున్నారు. మరో వైపు ఆమదాలవలస రోడ్లు, భవనాల శాఖ డీఈ కార్యాలయంలో కూడా సోదాలు జరుగుతున్నాయి. గత రెండేళ్ల కాలంలో జరిగిన పనులు, బిల్లు చెల్లింపులకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


అదేవిధంగా నెల్లూరు జిల్లాలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. నెల్లూరు నగరంలోని వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో పలు విభాగాలలో సోదాలు నిర్వహించి రికార్డులను పరిశీలిస్తున్నారు. అదేవిధంగా ఆత్మకూరులోని రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో కూడా ఏసీబీ అధికారులు సోదాలు చేసి రికార్డులు పరిశీలిస్తున్నారు. రికార్డుల పరిశీలన అనంతరం వివరాలు వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. మరోవైపు విశాఖ పట్నం జిల్లాలో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. బాలయ్య శాస్త్రి లేఅవుట్‌లోని జాయింట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పై ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఏసీబీ అదనపు ఎస్పీ షకీలా భాను, డీఎస్పీ రామచంద్రవరావు ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు.

### బాలయ్యశాస్త్రి లే ఔట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పై ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు..

విశాఖ జిల్లాలోని జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కార్యాలయంపై కొద్దిసేపటి క్రితం ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఏసీబీ డీఎస్పీ రామచంద్ర రావు,అడిషనల్ డిఎస్పి షకీలా ఆధ్వర్యంలో ఈ దాడులు కొనసాగుతున్నాయి. ఈ దాడులు రొటీన్ గా కొనసాగే తనిఖీ మాత్రమేనని అధికారులు ప్రాథమికంగా చెబుతున్నారు.జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ గా జె.శివ శంకర్ రెడ్డి వ్యవహరిస్తున్నారు.ఆయన ప్రస్తుతం కార్యాలయంలో లేరు.ఈ దాడుల్లో ఏసీబీ సీఐలు లక్ష్మణ మూర్తి, రమేష్, గఫూర్, కిషోర్ పాల్గొన్నారు .

# జయప్రకాశ్‌రెడ్డి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి

## వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి



అమరావతి: విలక్షణ నటుడు జయప్రకాశ్ రెడ్డి హఠాన్మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. తెలుగు సినీ పరిశ్రమ, రంగస్థలం ఓ అద్భుతమైన నటుడిని కోల్పోయిందని, ఆయన మరణం చిత్ర పరిశ్రమకు తీరనిలోటని ట్విటర్‌లో పేర్కొన్నారు. ఆయన ఆత్మకి శాంతిచేకూరాలని, భగవంతుడు ఆయన కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

# డెవలపర్ స్టూడెంట్స్ క్లబ్ ప్రారంభం

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం : విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన గూగుల్ డెవలపర్ స్టూడెంట్స్ క్లబ్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి క్లబ్‌ల సహాయంతో విద్యార్థులు అభివృద్ధి చెందుతున్న నూతన సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలన్నారు. తమ జ్ఞానాన్ని నిరంతరం విస్తృతం చేసుకోవడానికి కృషిచేయాలన్నారు.

గూగుల్ లీడ్‌గా ఎంపికైన శ్రీ లాస్యను వీసీ ప్రసాద రెడ్డి అభినందించారు. వర్సిటీ విద్యార్థులు మేధో పరంగా ప్రగతి సాధించడం వర్సిటీకి గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఆచార్య వి.వల్లీ కుమారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో స్టేడియం పనులు పూర్తి

## -రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం : జిల్లాలోనే ఎంతో ప్రాముఖ్యత కలిగిన కోడి రామ్మూర్తి స్టేడియం అసంపూర్తిగా ఉన్న నిర్మాణపు పనులను త్వరలోనే పూర్తిచేస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ హామీ ఇచ్చారు. మంగళవారం ఉదయం స్థానిక కోడి రామ్మూర్తి స్టేడియం నిర్మాణ పనులను ఉపముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దిన ఘన చరిత్ర ఈ స్టేడియంకు ఉందని, జిల్లాలోనే ఎంతో ప్రాముఖ్యత ఉన్న స్టేడియం ఇదని మంత్రి గుర్తుచేసారు. ఒక జాతీయస్థాయి వాలీబాల్ క్రీడాకారుడిగా క్రీడాకారుల సమస్యలు తనకు తెలుసునని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష హెూదాలో ఎప్పటికపుడు క్రీడా సంఘాలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుంటున్నానని తెలిపారు. రూ.15 కోట్లతో కోడి రామ్మూర్తి స్టేడియం నిర్మాణం పనులు జరుగుతున్నాయని, ఊడా నుండి విడుదల కావలసిన నిధుల జాప్యం కారణంగా నిర్మాణ పనులు ఆలస్యం జరుగుతున్నట్లు గుర్తించామని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఊడా కాస్త సుడాగా మారడం వలనే నిధుల జాప్యానికి కారణమయిందని, త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. స్టేడియం నిర్మాణానికి సంబంధించి నిధుల సమస్య లేదని, అసంపూర్తిగా ఉన్న స్టేడియం పనులన్నింటినీ త్వరలోనే పూర్తిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు యోచిస్తున్నట్లు మంత్రి వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. నివాస్, సెట్ సిఇఓ జి. శ్రీనివాసరావు, జిల్లా చీఫ్ కోచ్ బి.శ్రీనివాసకుమార్,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి పి.సుందరరావు, వాకర్స్ క్లబ్ సభ్యులు జి.ఇందిరాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





నర్సీపట్నం సబ్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా మంత్రి ఇంటివద్ద మంగళవారం ఉదయం కలిశారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com